




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ








సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం 22, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


# నియోజకవర్గాల పునర్విభజన హెచ్చరిక

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

శాసనసభ నియోజకవర్గాల పునర్విభజనపై వాడివేడి చర్చ జరుగుతున్న కొద్దీ వాటికి సంబంధించిన పరిష్కారాల తోపాటు అనేక ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వాటిలో జనాభా పెరిగిన రాష్ట్రాల్లో శాసనసభ స్థానాల సంఖ్యను పెంచి, పార్లమెంట్ స్థానాల్ని తగ్గించే చాలా సున్నితమైన ప్రతిపాదన కూడా ఉంది. శాసనసభ్యులు వారి ఓటర్లకు అందుబాటులో ఉండే ప్రథమ వ్యక్తులు కాబట్టి అది చాలా ప్రజాస్వామ్యయుతమైన సూత్రం, కానీ పార్లమెంట్ సభ్యులు జాతీయవిధానం పై ఆధారపడి వారి ఓటర్లకు ప్రాతినిధ్యం వహిస్తారు. కొత్త నియోజకవర్గాల పునర్విభజన సృష్టించే అధికార అసమతుల్యత గురించి దక్షిణాది రాష్ట్రాల భయాల్ని తొలగించే ఇతర మార్గాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, రాజ్యసభ స్థానాలను ఉత్తర,మధ్య,తూర్పు,పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాలకు సమానంగా పునఃపంపిణీ చేయవచ్చు.వీటిని ఇప్పటికే ఐదు భౌగోళిక జోన్లుగా విభజించారు. ప్రతి జోన్‌కు స్వంత జోనల్ కౌన్సిల్ ఉంది. వీటిలో ఫిబ్రవరి 2025లో సమావేశమైన పశ్చిమ జోన్ మినహా చాలా జోన్లలో 2023 నుండి సమావేశాలు జరగడం లేదు.

వివరాలు 2లో..



# బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.16.70 లక్షల కోట్లు ఖర్చు

- నాగార్జున సాగర్ నిర్మించారా? శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారా?
- ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించారా? విమానాశ్రయం నిర్మించారా?
- సింగరేణికి కూడా రూ.77వేల కోట్లు బకాయిలు
- ఏ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించారా?
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

అక్షర విజేత, హైదరాబాద్:



తెలంగాణలో గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 16.70 లక్షల కోట్ల నిధులు ఖర్చు చేశారని, అయితే ఆ మొత్తంతో ఏం నిర్మించారో, ఏం సాధించారో చెప్పాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆయన ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షల కోట్లు ఎందుకు ఖర్చు చేశారో నిలదీశారు. నాగార్జున సాగర్ నిర్మించారా? శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారా? ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించారా? విమానాశ్రయం నిర్మించారా? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక్కదానికే లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, అదీ కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. సింగరేణికి కూడా రూ.77వేల కోట్లు బకాయిలు పెట్టి పోయారని ఆరోపించారు. అసెంబ్లీ ఆమోదం లేకుండానే రూ.2.30 లక్షల కోట్లను ఖర్చు చేసిన విషయాన్ని కాగ్ వెల్లడించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లలో ఏ గ్రామంలో అయినా డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించారా?

-మిగతా 2లో

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి
## కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ !



అక్షర విజేత, హైదరాబాద్:

ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో శనివారం కూడా ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితులను సమీక్షించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్.. వడగళ్ళ వానతో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయక చర్యలు అందించాలన్నారు.

-మిగతా 2లో



## హైదరాబాద్‌లో ఐపీఎల్ మ్యాచ్..

### 2700 మంది పోలీసులతో భద్రతల

అక్షర విజేత, హైదరాబాద్:

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐపీఎల్ రేపటి నుంచి ప్రారంభం కానుంది. మార్చి 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 కోసం ఇప్పటికే ఘనంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇక 23వ తేదీన హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. మొత్తం 2700 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నట్లు రాచకొండ కమిషనర్ తెలిపారు. 'ఉప్పల్ స్టేడియంలో 450 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశాం.

-మిగతా 2లో



## తగ్గిన బంగారం ధరలు..?

అక్షర విజేత, హైదరాబాద్:

నేడు బంగారం ధరలు భారీగా దిగొచ్చాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ షాకిచ్చిన గోల్డ్ ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో బంగారం ఫ్యాన్స్ ఊరట చెందుతున్నారు. ఇవాళ వెండి ధరలు కూడా భారీగా పతనమయ్యాయి. నేడు తులం బంగారంపై రూ. 440 తగ్గింది. హ్యైదరాబాద్ లో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,022, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.8,270 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 400 తగ్గడంతో రూ. 82,700 వద్ద అమ్ముడవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 440 తగ్గడంతో రూ. 90,220 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ, విశాఖ పట్నంలో కూడా ఇదే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 82,850గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 90,370 వద్ద ట్రేడ్ అవుతోంది.

-మిగతా 2లో

## జడ్జి ఇంట్లో నోట్ల కట్ల ఉదంతంపై ప్రాథమిక విచారణ పూర్తి



వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఐపీఎల్ మ్యాచ్..

స్టేడియంలోనే ప్రత్యేక కంట్రోల్ రూమ్ పెట్టి ఏసీపీ సారథ్యంలో భద్రతను పర్యవేక్షిస్తాం. స్టేడియం ఎంట్రన్స్ వద్ద స్నిపర్ డాగ్స్, బాంబ్ స్క్వాడ్ రెడీగా ఉంచాం. క్రికెట్ మ్యాచ్ చూసేందుకు వచ్చే మహిళల కోసం షీటీమ్స్ కూడా అలర్ట్ చేశాం. క్రికెట్ అభిమానుల కోసం ఐదు చోట్ల ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశాం. స్టేడియంలోకి వాటర్ బాటిల్స్, ల్యాప్‌టాప్, అగ్గిపెట్టెలు, పలు ఎలక్ట్రానిక్ వస్తువులను నిషేధించాం' అని రాచకొండ పోలీసు కమిషనర్ వెల్లడించారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.16.70 లక్షల కోట్లు ఖర్చు

అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, నిధులను పూర్తిగా ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డును రూ. 7 వేల కోట్లకే 30 ఏళ్ల కాలానికి అమ్మేశారని ఆరోపించారు. తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని కూడా ముందే తీసుకున్నారని విమర్శించారు. నెరవేర్చలేని హామీలు ఇచ్చి కేసీఆర్ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. 2016-17లో రూ. 8 వేల కోట్లు, 2018-19లో రూ. 40 వేల కోట్లు, 2021-22లో రూ. 48 వేల కోట్లు, 2022-23లో రూ. 52 వేల కోట్లు, 2023-24లో రూ. 58,571 కోట్లు ఖర్చు చేయలేదని ఆయన పేర్కొన్నారు.

# జడ్జి ఇంట్లో నోట్ల కట్ల ఉదంతంపై ప్రాథమిక విచారణ పూర్తి

**అక్షర విజేత,ఢిల్లీ:**

ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్ల ఉదంతంపై ప్రాథమిక విచారణ పూర్తి అయింది. జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఘటనపై విచారణ చేపట్టారు. అందుకు సంబంధించిన రిపోర్టును కొలీజీయంకు అందజేశారు. సదరు జడ్జిపై ఆరోపణలు రుజువైతే..కఠిన చర్యలు ఉంటాయని న్యాయ నిపుణులు చెప్తున్నారు. ఇంతకుముందుకు జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ కోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం చీఫ్ సంజీవ్ ఖన్నా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే హోలీ సందర్భంగా వేడుకలు జరుపుకోవడానికి కుటుంబసభ్యులతో కలిసి సదరు జడ్జి సొంతూరుకు వెళ్లారు. ఆ సమయంలో ఆయన అధికారిక బంగ్లాల్లో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన అధికారులు..ఫైర్ సిబ్బందికి సమాచారమిచ్చారు. మంటలను అదుపు చేసే క్రమంలో ఇంట్లోకి ప్రవేశించిన సిబ్బందికి..ఓ గదిలో భారీ మొత్తంలో నిల్వ ఉంచిన కరెన్సీ నోట్లు గుట్టలుగా కన్పించడంతో..ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ !

రానున్న 48 గంటలలో భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. అకాల వర్షాల వలన ఏర్పడే నష్టాల అంచనాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు అందించాలన్నారు.

# ఇంటర్నేషనల్ ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం.

**అక్షర విజేత, రాయికల్:**




అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అందజేయనున్న ఉగాది స్వర్ణ నంది మరియు ఇంటర్నేషనల్ సేవా స్ఫూర్తి అవార్డు, పవర్ ఆఫ్ పురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంగాధరి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 64 కళల్లో ప్రతిభ కలిగిన స్త్రీ మరియు పురుషులకు అవార్డ్స్ కోసం మార్చి 28వ తేదీలోపు దరఖాస్తు తెసుకోవాలన్నారు. ఎంపికైన వారికి ఏప్రిల్ 5 న తరుణి బంకెట్ హాల్ అవార్డు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. వివరాల కోసం 6302908528 చరవాణి ద్వారా తెలుసుకోవాలన్నారు.

# అక్రమ రవాణా చేయుచున్న టిప్పర్ జెసిపి ని పట్టుకున్న పోలీసులు

**అక్షర విజేత గజ్వేల్:**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం దామరకుంట గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వి టిప్పర్ లో నింపుకొని అక్రమ వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మర్కూక్ పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. టిప్పర్ నెంబర్లు టి టి ఎస్ 10యు బి -1957, మరియు ఒక జెసిపి,ని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు

1 గంగాన శ్రీనివాస్ తండ్రి పోచయ్య, నివాసం బంగ్లా వెంకటాపూర్

2 మమ్మద్ ఇద్దు తండ్రి మాషుక్, జెసిపి డ్రైవర్ లపై

మర్కూక్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూపోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం,గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# నియోజకవర్గాల పునర్విభజన హెచ్చరిక

జనవరి 2025లో చెన్నైలో సమావేశం జరగాలనే ప్రణాళిక ఉన్నప్పటికీ, దక్షిణాది జోన్ కౌన్సిల్ సమావేశం 2022 నుండి జరగడం లేదు. రాష్ట్రాల మధ్య వివాదాల్ని పరిష్కరించడానికే జోనల్ కౌన్సిళ్లు ఏర్పడ్డాయి,అంతర్రాష్ట్ర మండలి రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలు-కేంద్రం మధ్య సంబంధాల్ని రెంటినీ కూడా పరిష్కరించగలదని విమర్శకులు వాదిస్తారు. కానీ ఆచరణలో కౌన్సిళ్లు మాత్రం ఆధార్ నుండి సుపరిపాలనకు సంబంధించిన ఉన్న అనేక అంశాల్ని చేపడుతున్నాయి. వాటి పరిధి మేరకు వాటిని బహుశా హోం మంత్రిత్వ శాఖ పరిధి నుండి విముక్తి చేయాల్సిన అవసరం ఉంది. జోనల్ కౌన్సిళ్లు ఇప్పుడు స్తబ్దతగా ఉన్న అంతర్రాష్ట్ర కౌన్సిల్ ద్వారా కేంద్ర కార్యనిర్వాహక వర్గంతో సమన్వయం చేసుకోవచ్చు. (దాని వెబ్‌సైట్ సమాచారం ప్రకారం అది 2016లో చివరిసారిగా సమావేశమైంది). అంతర్రాష్ట్ర కౌన్సిల్‌కు ఎక్కువ అధికారంతో పాటు శాశ్వతత్వం అవసరం.

**జమ్మూ-కాశ్మీర్‌లో**

పైన పేర్కొన్న రెండు ప్రతిపాదనలను కలిపితే,ఎన్నికల ప్రాతినిధ్యం, సమాఖ్యతత్వం (ఫెడరలిజం) రెండూ మరింత బలోపేతం అవుతాయి.కానీ 2026లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో సంభవించబోయే చిక్కుల పట్ల కూడా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది. ఇటీవలి కాలంలో రెండు రాష్ట్ర స్థాయి నియోజకవర్గాల పునర్విభజన జరిగింది: మొదటిది 2022లో జమ్మూ, కాశ్మీర్‌లో, రెండోది 2023లో అస్సాంలో జరిగింది. జమ్మూ, కాశ్మీర్ లో జరిగిన పునర్విభజనను భారతీయ జనతా పార్టీ మినహా, అంతకు పూర్వం రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు చాలా తీవ్రంగా విమర్శించాయి. సంఖ్య రీత్యా జమ్మూకు 6 స్థానాలు, లోయకు ఒక స్థానాన్ని కల పడం వల్ల జమ్మూ ఓటర్ల ఓటు 1.2 కాగా, లోయ ఓటర్ల ఓటు ఒకటిగా ఉంది. ఎలాంటి పాలనా పరమైన, భౌగోళిక సంబంధం లేకుండానే కొత్త నియోజకవర్గాల్ని సృష్టించారు. వాస్తవానికి, జమ్మూకు చెందిన పూంచ్, రాజౌరీలను లోయలోని అనంతనాగ్ లోక్‌సభ స్థానానికి కలపడం వల్ల పాలనా పరమైన, భౌగోళిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఎందుకంటే మొదటిది పిర్ పంజాల్ కు చెందినది కాగా రెండవది జీలం లోయలో ఉంది.

ఇంకా దారుణమైన విషయం ఏంటంటే, సరిహద్దును నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్ మతపరమైన ప్రమాణాలను ఉపయోగించిందని శాసనసభ నియోజకవర్గాల్లో చేసిన మార్పులు సూచించాయి. ఆరు కొత్త నియోజకవర్గాలుగా ఉన్న జస్రోతా, రామ్ గర్, రామ్ నగర్, వైష్ణోదేవి, పాడార్-నాగ్సేని, దోడా వెస్ట్ లు హిందువులు అధిక సంఖ్యాకులుగా ఉన్న నియోజకవర్గాలు. ఆ తర్వాత, ఇంతకు పూర్వం ఇందర్వాల్ నియోజకవర్గంలోని ప్రాంతాలను చేర్చడం ద్వారా ముస్లింలు అధిక సంఖ్యాకులుగా ఉన్న కిష్త్వార్ నియోజకవర్గాన్ని హిందువులు అధిక సంఖ్యాకులుగా ఉన్న నియోజకవర్గంగా మార్చారు. ముస్లింలు అధిక సంఖ్యాకులుగా ఉన్న దూరు (1.92లక్షలు), సురాన్కోట్ (1.77లక్షలు) నియోజక వర్గాలతో పోలిస్తే వైష్ణోదేవి, పాడార్, దోడా వెస్ట్ నియోజకవర్గాల్లో అతి తక్కువ మంది ఓటర్లు (50000) మాత్రమే ఉన్నారు. ఈ మూడింటిలో ఏ ఒక్క నియోజకవర్గం కూడా దాని జిల్లాలోని ఇతర ప్రాంతాలకు భౌగోళికంగా భిన్నంగా లేదు.

**అస్సాంలో**

అస్సాంలో కూడా నియోజకవర్గాల పునర్విభజన కొంచెం భిన్నమైన నమూనాను అనుసరించి అలాంటి ఫలితాల్నే రాబట్టింది. శాసనసభ స్థానాల సంఖ్యను స్తంభింపజేశారు. అయితే అస్సాం మంత్రివర్గం ముందుగానే నాలుగు జిల్లాలను, అవి అంతకు ముందు వేరు చేయబడిన జిల్లాలుగా మార్చి జిల్లాల సంఖ్యను 35 నుండి 31 కి తగ్గించారు. ఈ విలీనం, పది ముస్లిం అధిక సంఖ్యాక నియోజకవర్గాలైన దక్షిణ సల్మార, బార్ పేట (2స్థానాలు), దారంగ్, నాగావ్, డిబ్రుగర్, శిబ్ సాగర్, జోర్హత్, హైలాకండి, కరీంగంజ్‌లను కోల్పేయేందుకు దారి తీయగా, హిందూ, గిరిజన స్థానాల సంఖ్య పెరిగింది. జమ్మూ, కాశ్మీర్‌లో వలే అస్సాం పునర్విభజన కూడా చాలా భిన్నమైన జనాభా పరి మాణం గల నియోజకవర్గాలను సృష్టించింది.

ఇంకో మాటలో చెప్పాలంటే, 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజన కసరత్తును వ్యతిరేకించేవారు పక్షపాతంతో కూడిన జనాభా ప్రమాదం గురించి భయపడకూడదు. ఇటీవల కాలంలో పునర్విభజన కమీషన్లు ఎక్కువ జనాభా గల నియోజకవర్గాలతో పాటు తక్కువ జనాభా గల నియోజకవర్గాలను ఏర్పాటు చేయాడానికి ఏ మాత్రం సంకోచించడం లేదని జమ్మూ, కాశ్మీర్, అస్సాం ఉదాహరణలు సూచిస్తున్నాయి. ఈ చర్యలు మైనార్టీలను అణగదొక్కి మతపరంగా ప్రయోజనాలు పొందడానికి ఉపయోగ పడుతున్నాయి. 2026 పునర్విభజన సమయంలో కూడా ఇదే వ్యూహాన్ని అనుసరించరని విశ్వసించడానికి ఏదైనా కారణం ఉందా?

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ప్రతిపక్షం ఇంకా ఈ ప్రమాదం పై దృష్టిని కేంద్రీకరించనే లేదు.కచ్చితంగా ప్రతిపక్షం ఆ పని చెయ్యాలి. అన్ని ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాలు అధిక మైనార్టీ జనాభా ముఖ్యంగా ముస్లిం జనాభాను కలిగి ఉన్నాయి. వాస్తవం, చాలా రాష్ట్రాల్లో ప్రాంతీయ గుర్తింపు, మత గుర్తింపును అధిగమిస్తుంది. ఉదాహరణకు, గతంలో జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్ని కల్లో మెజారిటీ బెంగాలీ, తమిళ హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు వారి ప్రాంతాలకు చెందిన లౌకిక ప్రాంతీయ పార్టీలైన తృణమూల్ కాంగ్రెస్, ద్రావిడ మున్నేట్ర కజగంకు ఓట్లు వేశారు. కానీ ఈ మతతత్వేర ఓటింగ్ నమూనా కొనసాగుతుందన్న గ్యారెంటీ కూడా ఏమీ లేదు. దీనికి భిన్నంగా నియోజకవర్గాల మతతత్వ విభజన దక్షిణాది రాష్ట్రాల్లో కూడా జరిగే అవకాశం ఉంది. జమ్మూ, కాశ్మీర్, అస్సాంలలో ఇది అలాంటి ప్రభావాన్ని కచ్చితంగా చూపింది. అక్కడ దాదాపు అన్ని నియోజకవర్గాల్లో బీజేపీకి ఓట్లు వేశారు.

సరిహద్దు రాష్ట్రాల్లోని కేంద్ర పరిపాలనా విధానాలు కేంద్ర భూభాగంలో పునరావృతంకావని మనం విశ్వసిస్తాం. అది ఒకప్పుడు వాస్తవం కానీ ఇప్పుడు ఆ విధంగా లేదు. ఘర్షణలు జరిగే ప్రాంతాల్లో ముఖ్యంగా సరిహద్దుల్లో అసమ్మతి ప్రకటించిన వారికి వ్యతిరేకంగా అనాగరిక చట్టాల్ని ప్రయోగించడం ఒకప్పుడు చాలా సర్వసాధారణం, ఇప్పుడు అది దేశ వ్యాప్తంగా వ్యాపించింది. అదే విధంగా మైనార్టీలను అవమానించే చర్యలు బాగా పెరిగాయి. జనాభా ప్రాతిపదికన ఏర్పడే పునర్విభజన ఫలితంగా పెద్ద ఉత్తరాది రాష్ట్రాలకు, మిగిలిన రాష్ట్రాలకు మధ్య సంభవించే అధికార అసమతుల్యత ప్రస్తుతం నిస్సందేహంగా ఒక కచ్చితమైన ప్రమాదం. కానీ దాన్ని, మరొక కచ్చితమైన, ప్రస్తుత ప్రమాదం- మతపరంగా నియోజకవర్గాల పునర్విభజనను కప్పి వేయడానికి అనుమతించకూడదు. ప్రతీది ఈ దేశ ఐక్యతను ఒక భిన్నమైన మార్గంలో బెదిరిస్తుంది. మొదటి అడుగు, యూనియన్‌లో మెరుగైన అభివృద్ధిని సాధించిన రాష్ట్రాల ప్రభావాన్ని తగ్గించడం ద్వారా మెరుగైన అభివృద్ధిని సాధించిన రాష్ట్రాలను తక్కువ అభివృద్ధిని సాధించిన రాష్ట్రాల నుండి విభజిస్తుంది.రెండో అడుగు మత ప్రాతిపదికన ప్రజల్ని విభజిస్తుంది.ఈ రెండు అడుగులు కలిసి మన బహుళత్వ సమాఖ్య పునాదులపై భయంకరమైన దాడి చేస్తాయి. వాటిని నిలువరించాలి.

# ఏళ్ల నుండి రంజాన్‌ని పండుగకు కిట్లు ఇస్తున్నది హరీష్ రావు

**రంజాన్ పండుగ ను అధికారికంగా గుర్తింపు ఇచ్చి, తోఫాలను ఇచ్చింది బి అర్ ఎస్ పార్టీ**

**బి ఆర్ ఎస్ పార్టీ కి వచ్చే పేరును ఓర్వ లేక.. రాజకీయం గా ఎదురుకోలేక కాంగ్రెస్ పార్టీ విమర్శలు**

**పేద ముస్లిం ల,మైనార్టీ అభ్యున్నతికి కృషి చేసింది బి అర్ పార్టీ**

**మైనార్టీ ల సంక్షేమం పై చర్చకు సిద్ధమా**

**కాంగ్రెస్ వైఖరి పై మండి పడ్డ బి ఆర్ ఎస్ మైనార్టీ నేతలు**




**అక్షర విజేత సిద్ధిపేట**

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గత కోనేళ్లుగా తన మిత్రుల సహకారం తో సిద్దిపేట పేద ముస్లిం లకు తనవంతు సహాయం గా కిట్లని పంపిణి చేస్తున్నారు. అది ఓర్వ లేని కాంగ్రెస్ పార్టీ నేతలు రాజకీయం చేశారుని సిద్దిపేట బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ నేతలు మండి పడ్డారు. సిద్దిపేట లో కౌన్సిలర్ మోహిజ్, మైనార్టీ నాయకులు అతిక్ లు వేరు వేరుగా మాట్లాడారు. సిద్దిపేట నియోజకవర్గం లో హరీష్ రావు ఎన్నో ఏళ్లుగా రంజాన్ కు నిరుపేద ముస్లిం లకు తన వంతు సహాయం గా తన మిత్రుల సహకారం తో రంజాన్ కు నిత్యవసర సరుకులు అందజేస్తున్నారని, అదే మాదిరిగా ఈ సంవత్సరం అందిచ్చేందుకు మదీనా ఫంక్షన్ హాలో పెట్టమని దాన్ని ఓర్వ లెక కాంగ్రెస్ పార్టీ నేతలు రాజకీయం చేసారన్నారు.హరీష్ రావు నియోజకవర్గ ఎమ్మెల్యే తను పేద ప్రజలకు ఏదైనా చేయాలి అనుకుంటారు.అది ప్రభుత్వం ఇచ్చింది హరీష్ రావు ఎలా ఇస్తాడు అనడం కాంగ్రెస్ పార్టీ అబద్దపు ప్రచారం చేస్తున్నారు.హరీష్ రావు స్వంత గా తెస్తే కూడా కాంగ్రెస్ పార్టీ పంచుతా అనడం పోలీస్ లను ప్రజలను తప్పు దోవ పట్టీయడమే అని. మేము ఇచ్చిన టోకెన్స్ పక్కన పెట్టి.. కాంగ్రెస్ ఫోటో పెట్టుకొని దొంగ టోకెన్స్ ఇచ్చి కార్యకర్తలకు హరీష్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ తెచ్చిన కిట్ల పంపిణి చేశారు. అధికార అహంకారం, పోలీస్ లను అడ్డుపెట్టుకొని దౌర్జన్యం గా కాంగ్రెస్ కిట్లను పంపిణి చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండు ఏళ్ళు అవుతుంది ప్రభుత్వ పరంగా సిద్దిపేట లో కిట్లు ఇచ్చిందా సిద్దిపేట మైనార్టీ లకు కాంగ్రెస్ పార్టీ చేసింది ఏంటి సిద్దిపేట మైనార్టీ అభ్యున్నతికి కృషి చేశారు.పేద ముస్లిం మైనార్టీలకు అండగ నిలిచారు.రంజాన్ పండుగను అధికారికం గా గుర్తించి పదేళ్ల పాటు ప్రతి యేటా ముస్లిం లకు తోఫా ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం కెసిఆర్ హరీష్ రావులు బి ఆర్ ఎస్ పార్టీ కి హరీష్ రావు కి వచ్చే పేరు ను ఓర్వ లేక అధికార అహంకారం తో కాంగ్రెస్ పార్టీ పండగల ను కూడా రాజకీయం చేస్తుందన్నారు. బి ఆర్ నేతలను విమర్శిస్తున్నారు.దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ లను ఓటు బ్యాంక్ గా వాడుకున్న చరిత్ర ఉందని గమనించాలి మైనార్టీ ల అభ్యున్నతికి కృషి చేసింది బి ఆర్ ఎస్ పార్టీమైనార్టీ సంక్షేమం పై కాంగ్రెస్ పార్టీ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.ఈ కార్యక్రమం లో నాయకులు గోరేమియా,గౌస్, అద్నన్, ఆరిఫ్, ఖయ్యుమ్ పాషా, ఫసియుద్దీన్, అల్తాఫ్, జుబర్, సబల్ తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో అక్షర అభ్యాసం

**అక్షర విజేత, రాయికల్:**



రాయికల్ మున్సిపల్ పరిధిలో గల 8వ అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకి అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ రెండు సంవత్సరాల ఆరు నెలలు నిండిన పిల్లలని ఖచ్చితంగా అంగన్వాడి సెంటర్ కు పంపాలన్నారు. పిల్లల మెదడుపై ఒత్తిడి పడకుండా సులువుగా అక్షరాలు నేర్చుకోవడం, అంకెలు నేర్చుకోవడం బొమ్మలతో అక్షరాలను గుర్తుపట్టడం పదాలను పలకడం సులువుగా నేర్పడం జరుగుతుందని, ఒత్తిడితో చదువు నేర్పినచో వారి జ్ఞాపకశక్తి తగ్గుతుందని సులువుగా నేర్చుకునే విధానంలో మేధాశక్తి ఎక్కువగా ఉంటుందని , పిల్లలు బరువు తక్కువ ఉండి ఆనారోగ్యానికి గురి అయినచో వారికి సరియైన పోషకాహారం అందిస్తూ సలహాలు, సూచనలు అందిస్తూ అంగన్వాడీ టీచర్ అమ్మలాగాలాలిస్తూ,విద్యనేర్పిస్తుంటారు. అంగన్వాడి స్కూల్ నుండి పై చదువుల కొరకు స్కూల్ కి వెళ్ళిన పిల్లలు చాలా చురుగ్గా విద్యనభ్యసిస్తున్నారాన్నారు. అంగన్వాడి సేవలు తప్పకుండా ప్రతి కుటుంబం నుండి అందుకోవాలని పిల్లలని అంగన్వాడి సెంటర్ కు పంపాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు ఎం.పద్మ యు.రమాదేవి అంగన్వాడి ప్రీస్కూల్ పిల్లలు మరియు తల్లులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**అక్షర విజేత ఇల్లంతకుంట :**



మండల కేంద్రంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ రాజేశం, బీసీ సెల్ అధ్యక్షులు ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి జమాల్, శుక్రవారం రోజున పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మీద అసత్య ప్రచారం చేస్తూ పబ్బం గడపడానికి మాత్రమే పనిచేస్తారు, నిన్న మొన్న జరిగిన చిన్న చిన్న సమస్యలను పెద్ద సమస్యలు గా చేసి చూపించుకుంటూ ఎమ్మెల్యే అయిన కవ్వంపల్లి సత్యనారాయణ పై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఉన్నారు. ఎలాంటి అవినీతి చేయకుండా ప్రజాసేవే చేయడమే ఆయన జీవిత లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తే ఆయన మీద బురద జల్లడం జరుగుతుంది కానీ,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారి మీద అబండాలు వేసుకుంటూ తన అవినీతి ఎక్కడ బయట పడుతుందో అని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మీద నిందలు వేయడం మానుకోండి, అది మానుకోకుంటే రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు,అవినీతి కి పాల్పడిన వ్యక్తులు ఎవరైనా ఉపేక్షించేది లేదు వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిరుపతి గౌడ్, వీరేశం,జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్,ఎలుక అనిల్ కుమార్,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తపెల్లి బాబు, బంగారి ఆంజనేయులు, గూడా ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖగోళం అంశాలపై విద్యార్థులకు అవగాహన ప్రొఫెసర్ రఘునందన్ కుమార్





అక్షర విజేత కృష్ణ

ఖగోళ అంశాలపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడెబల్లూరులో ప్లానెటరీ అడ్వైజర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ రఘునందన్ కుమార్ అవగాహన కల్పించారు. కాల మండలాలు, కాలాల గమనం వాతావరణంలో మార్పులు ఖగోళంలో జరిగే అన్ని విషయాల పట్ల విద్యార్థులకు ప్రొఫెసర్ వివరించారు. శుక్రవారం పగలు రాత్రి సమానంగా ఉండడంతో నిలువురాలను సందర్శించిన ప్రొఫెసర్ గుడెబల్లూరు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఖగోళ అంశాలపై వివరించారు. 3,500 సంవత్సరాల క్రితం మూడు మాల్ ప్రాంతంలో ఆదిమానవులు కాల మండలాలు కనుగొనడం చారిత్రక విషయం అన్నారు నిలువురాలపై 2002 సంవత్సరం నుండి పరిశోధనలు చేస్తున్నామని నిలువురాల యొక్క విశిష్టత ఎంతో గొప్పది అన్నారు. అదేవిధంగా సూర్యుని గమనం, చలి, రాత్రి, పగలు వేడి అంశాలపై విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. అనంతరం సూర్యుని చూడడానికి తయారుచేసిన తయారు చేసిన ప్రత్యేక అద్దాలను విద్యార్థులకు అందించి వివరించారు. అంతరిక్ష కేంద్రంలో సునీతా విలియమ్స్ యొక్క ప్రయాణం గురించి వారి ఆహారం, ఇతర అంశాల పట్ల విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. భారతదేశంలో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఎక్కువమంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అని కావున విద్యార్థులు ఖగోళ శాస్త్రం పై అవగాహన పెంచుకొని భవిష్యత్తులో ఇస్రోలాంటి సంస్థల్లో శాస్త్రవేత్తలుగా మారాలని కోరారు. 9వ తరగతి విద్యార్థులకు ఇస్రో ఆధ్వర్యంలో యువికా ప్రోగ్రామ్ ద్వారా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించనున్నారని ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, తిరుమలరావు, చంద్రశేఖర్,శ్రీనివాసులు,రవి, నర్మదా, ఆనంద, భాగ్యమ్మ లక్ష్మి, గ్రామ యువకులు బస్వరాజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

**పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**

**పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ -2023 అమలు**



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట పట్టణంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్ ఆర్ కే టెక్నో స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేట ప్పుడు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 69 సెంటర్‌లలో పదవ తరగతి పరీక్షలు

**జిల్లాలో 12832 మంది హాజరు,60 మంది గైర్హాజర్**

**10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరీక్షల నిర్వాహకుల కు ఆదేశించారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షలు జిల్లా లో 69 సెంటర్ లలో ప్రారంభం కాగా జిల్లా లోని జడ్ పి ఎచ్ ఎస్ బాలురు , జడ్ పి ఎచ్ ఎస్ బాలికలు, సెంట్ ఆంథోనీ హై స్కూల్,సంగం లక్ష్మి బాయి బాలికల స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. 12892 మంది విద్యార్థులలో 12832 మంది హాజరయ్యారని,60 మంది గైర్హాజరైనట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు , టాయిలెట్ , విద్యుత్తు , వైద్య సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ నిర్వాహకులకు ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో సెంటర్ ఇంచార్జి లు, సంబధిత అధికారులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**-తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్**



అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన మన్నే వెంకటయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ శుక్రవారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్,మాజీ యూత్ ప్రెసిడెంట్ కరుణాకర్,మాజీ వార్డ్ మెంబర్ గణేష్,మ్యాకల శ్రీనివాస్,బాలస్వామి, కనకయ్య,రఘుపతి,సత్తయ్యలతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

## విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి**



అక్షర విజేత సిద్ధిపేట

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్, ఎస్ ఆర్ కే డిజి హై స్కూల్, పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రశ్న పత్రాలు ఎన్ని గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరాయి, ఏమైనా సమస్యలు ఉన్నాయా హాజరు శాతం తదితరు వివరాలను పరీక్షల నిర్వహణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్, సెక్యూరిటీ, ఫర్నిచర్, మెడికల్ క్యాంపు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం అయినందున పరీక్ష రాస విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని పరీక్ష కేంద్రాలలో చల్లని త్రాగునీరు, ఫ్యాను, ఓఆర్ఎస్ ప్యాకెట్లతోపాటు అవసరమైన ఔషధాలు, మరుగుదొడ్లు తదితర అన్ని సౌకర్యాలను సమకూర్చాలని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి ఉన్నారు.



# మీడియా పాలసీని ప్రకటించాలి -పురుషోత్తం నారగౌని

**తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక**

**పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి**

**తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**



అక్షర విజేత మంచిర్యాల

ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు.

రాష్ట్రావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు మరియు ఛానల్ సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టిరుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టు ల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు.



ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అవునూరి సంపత్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కమిటీ : జిల్లా అధ్యక్షుడిగా యు.రాజు పటేల్, ప్రధాన కార్యదర్శిగా కె.అరుణ్ కుమార్, కోశాధికారిగా ఎం.మనోజ్, ఉపాధ్యక్షులుగా బి.రాజశేఖర్, ఆర్.అరుణ్ కుమార్, కే. సారయ్య, బి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా టి. శ్రీనివాస్ ఎం వినోద్ ఏ సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాము,సూర్యనారాయణ, వెంకటేష్, లక్ష్మణ్, ఈసీ మెంబర్లుగా బి.వెంకటేష్, బి.రవీందర్, రాజేశ్వరరావు, షంషీద్, సతీష్ లు ఎన్నికయ్యారు.

# కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా పాదయాత్రలు

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా గ్రామ గ్రామాన పాదయాత్రలు చేపడుదామని మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏఐసీసీ పిలుపు పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్యే ఆరికల నర్సారెడ్డి, సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సంతోష్, నుడ చైర్మన్ కేశ వేణు హాజయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జై బాపు, జై భీం, జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని దేశ ప్రజలందరి భవిషత్ కోసం చేపట్టడం జరిగిందని, దేశ ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పించిన రాజ్యాంగాన్ని కాలరాస్తూ అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి నాయకుల తీరును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ తీసుకుంది అని, అందులో భాగంగా ఈ నెల 19వ తేదీన రాష్ట్రస్థాయిలో, ఈరోజు జిల్లా స్థాయిలో, 28వ తేదీ వరకు మండల స్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సన్నాహక సమావేశాలు నిర్వహించి గ్రామ గ్రామాన పాదయాత్రలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ ప్రజలకు అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులను భంగం చేస్తుంది అని, రాజ్యాంగ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ పరిపాలన కొనసాగిస్తుందని దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత భారత పౌరులు అందరి పైన ఉంది అని, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్రజాస్వామిక పనులను ఎండగాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరే వేసే విధంగా పాదయాత్రలు కొనసాగాలని మండల అధ్యక్షులకు కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ నాయకులు తమ సమయాన్ని కేటాయించి ప్రజలకు రాజ్యాంగ విలువలు అందించే విధంగా అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేరవేసే విధంగా ప్రతి మండలంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం అనేది కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎంతో ముఖ్యమైనది అని, రాజ్యాంగ పరిరక్షణ అనేది మన బాధ్యత అని రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు చేయడం ద్వారా దేశంలో బిజెపి చేస్తున్న కుట్రలు ప్రజలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని, అదేవిధంగా గ్రామ గ్రామాన క్షేత్రస్థాయిలో పాదయాత్రలు చేస్తూ ప్రజలకు వద్దకు వెళ్లడం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వాటిని పరిష్కరించేవిధంగా దోహదపడడానికి ఉపయోగపడుతుందని, అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా తరువాత కాంగ్రెస్ నాయకులకు ప్రజలకు మధ్య వచ్చిన కొంత దూరాన్ని తగ్గించే విధంగా పాదయాత్ర ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రతి మండలంలో ఈ నెల 28వ తేదీ వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో అన్నిటికంటే ముందు నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా కంకణ బద్ధులమై పని చేయాలని ఆయన కోరారు. నిజామాబాద్ రూరల్ బాల్కొండ నియోజకవర్గంలోని అందరూ నాయకులను సమన్వయపరుస్తూ అందరితో మాట్లాడుతూ కార్యక్రమాన్ని పూర్తి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి, ఆర్మూర్ ఇంచార్జి వినయ్ రెడ్డి,ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ ఏబీ శ్రీనివాస్,పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి,ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, మాజీ పీసీసీ కార్యదర్శి రం భూపాల్,మాజీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడె సంతోష్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా ఫిషర్మాన్ అధ్యక్షులు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అవెజ్ ఖాన్,ఈసా,సుమన్,సాకినాల శివ కుమార్, పి గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,వివిధ మండలాల అధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్దా భారీ బందొబస్తు



**అక్షర విజేత కృష్ణ**

పదవ తరగతి పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలోని వివిధ పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు సిబ్బంది. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 200 మీటర్ల వరకు ప్రజలు ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్ష మొదలు నుండి పూర్తయి పేపర్లు రిటన్ వెళ్లే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్



**అక్షర విజేత సిద్ధిపేట**

జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్ శుక్రవారం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న ఇందిరానగర్ జెడ్ పి హెచ్ ఎస్ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి పరీక్ష సందర్భంగా విద్యార్థులకు సమకూర్చిన సౌకర్యాలను, మరియు పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాఫీగా పరీక్షలను నిర్వహించాలని పరీక్షల నిర్వహణ అధికారులను ఆదేశించారు.



# ఎతిక్స్, డిసిప్లేన్ అర్చరీ ఫెడరేషన్ అఫ్ ఇండియా కమిటీ చైర్మన్ గా ఈగ సంజీవరెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:**



అర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్, డిసిప్లేన్ చైర్మన్ గా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, అర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అయిన ఈగ సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈగ సంజీవరెడ్డి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏతిక్స్ , డిసిప్లేన్ చైర్మన్ ఎంపిక పట్ల జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అంద్యాల లింగయ్యా, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, భూమారెడ్డి, ఉపాధ్యక్షులు భక్త వత్సలం, ప్రవీణ్ రెడ్డి, గాధారి సంజీవ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు విజయ కాంత్ రావ్, రాజగౌడ్, అబ్దుల్ ఒమార్, మనోజ్ కుమార్, సురేష్, రమేష్, అబ్బన్న, జావీద్,పలు క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# పెద్ద శంకరంపేటలో ఓ మోస్తారు వర్షం

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**

పెద్ద శంకరంపేటలో శుక్రవారం సాయంత్రం దాదాపు 20 నిమిషాల పాటు ఓ మోస్తారు వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ ఎక్కువగా ఉండటంతో ఎండ వేడిమికి గురైన ప్రజలు సాయంకాల సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. వాతావరణం చల్లబడడంతో పాటు దాదాపు 20 నిమిషాల పాటు ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తారు వర్షం కురిసింది. పెద్ద శంకరంపేట లోని పాత గ్రామపంచాయతీ వార్డులో మురికి నీరు రహదారిపై పొంగిపొర్లడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఒకసారిగా వాతావరణం చల్లబడడంతో ప్రజలకు కొంతమేర ఉపశమనం కలిగిందని పలువురు పేర్కొన్నారు.



# విద్యాశాఖ మంత్రిని నియమించండి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చెయ్యాలి ఏబీవీపీ డిమాండ్

**అక్షర విజేత, దుండిగల్ :-**

విద్యాశాఖకు కనీసం 15% బడ్జెట్ కేటాయించని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా బాచుపల్లి శాఖ చైతన్య కాలేజీలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించరు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నాగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశాల్లో విద్యాశాఖకు రాష్ట్ర ప్రభుత్వం 23,108 కోట్లు అంటే 7 శాతం ఇవ్వడం సిగ్గుచేటు. ఇతర రాష్ట్రాల్లో చూసుకున్నట్లయితే 12 - 13 శాతం బడ్జెట్ విద్యాశాఖకు ఇస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే మన రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖ పై ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుంది. ఈరోజు రాష్ట్రంలో పాఠశాలల నుంచి యూనివర్సిటీ వరకు విద్యార్థులు ఎన్నో సమస్యలకు గురవుతున్నారు. విద్యాశాఖ గురించి పట్టించుకునే విద్యశాఖ మంత్రిని కూడా నియమించలేకపోతున్నారు. ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంకా సర్టిఫికెట్లు రాక ఉద్యోగాలకు వెళ్లలేకపోతున్నారు.రాష్ట్రంలో దాదాపు 8 వేలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ పెండింగ్ ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా నిద్ర మేల్కొని విద్యాశాఖ మంత్రిని నియమించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేసి,విద్యాశాఖకు సంబంధించినటువంటి బడ్జెట్ ను 7% నుండి15% కు పెంచాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది లేని పక్షాన అసెంబ్లీని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వైష్ణవి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు



# డౌన్ సిండ్రోమ్ పిల్లల పట్ల చిన్న చూపు చూడొద్దు

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :**

డౌన్ సింద్రోమ్ పిల్లలు పుట్టడానికి నివారణ చర్యలు లేవని గర్భ విచ్చిత్తి మాత్రమే మార్గమని,డౌన్ సింద్రోమ్ పిల్లలు కలిగిన తల్లిదండ్రులు ప్రేమ అనురాగాలు,ఎక్కువ శ్రద్ధ పిల్లల పట్ల చూపించినట్లయితే ఆ పిల్లల్లో మార్పు వస్తుందని ఆ పిల్లల పట్ల చిన్నచూపు చూడవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ పి పద్మావతి ఆమె కోరారు. జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్ స్ట్ర క్షన్ ఆధ్వర్యంలో ప్రపంచ డౌన్ సింద్రోమ్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ పి పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉన్నట్లయితే ఇద్దరు పిల్లలకు సమానమైన తెలివితేటలు ఉండవని అట్లాగే డౌన్ సింద్రోమ్ పిల్లలు కొంచెం తెలివి తక్కువగా ఉంటారని వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని కోరారు. డౌన్ సింద్రోమ్ పిల్లల అభ్యున్నతికి జ్యోతి,సిద్దయ్యలు స్నేహ సొసైటీని ఏర్పాటు చేసి ఇలాంటి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అభినందించారు. పిల్లలు వారు వేసిన డ్రాయింగ్స్,పెయింటింగ్స్ చాలా బాగున్నాయని నార్మల్ పిల్లలు కంటే కూడా బాగా వేశారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి మాట్లాడుతూ డౌన్ సింద్రోమ్ పిల్లలు దేవుడిచ్చిన వరమని,తల్లిదండ్రులు భావించినప్పుడు ఆ పిల్లల అభివృద్ధి సక్రమంగా జరుగుతుందని ఇలాంటి పిల్లలను ప్రత్యేక పాఠశాలలో చేర్పించినప్పుడు వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. స్నేహ సొసైటీలోని పిల్లలు యోగా ,డాన్స్, డ్రాయింగ్ ఎన్నో రంగాల్లో ముందున్నారని వారికి విద్యాబుద్ధులు అందించిన స్నేహ సొసైటీని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ స్త్రీ పురుషుల్లో23 జతల క్రోమోజోములు ఉంటాయని 21వ క్రోమోజోములోని ట్రైజోమ్ వల్ల డౌన్ సింద్రోమ్ పిల్లలు పుడతారని ఒక క్రోమోజం అధికంగా ఉండటం వల్ల డౌన్ సింద్రోమ్ పిల్లలు పుడతారన్నారు. డౌన్ సింద్రోం పిల్లల్లో సాధారణంగా మైల్ స్టోన్స్ అన్ని ఆలస్యంగా అభివృద్ధి చెందుతాయని కానీ వారికి సహకారాన్ని అందిస్తే వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ,పిల్లల వైద్య నిపుణులు అవినాష్,పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య,అందుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి,మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి,పిల్లల తల్లిదండ్రులు మానసిక మానసిక వికలాంగ విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు. డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న డౌన్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# తాగు నీటి కోసం అమృత్ కాల్ పథకం ద్వారా రూ.93 కోట్లతో తాగునీటి పనులు సత్వరంగా చేపట్టాలి






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

కామారెడ్డి జిల్లాలో తాగు నీటి ఎద్దడి నివారణ కోసం అమృత్ కాల్ పథకం రూ. 93 కోట్లతో తాగునీటి పనులు సత్వరంగా చేపట్టాలని నీటి ఎద్దడి ఏర్పడకుండా సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సూచించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సమీకృత జిల్లా కార్యాలయలా సముదాయంలో కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ వేసవికాలం వస్తున్నందున నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ అమృత్ కాల్ పథకంలో 93 కోట్ల రూపాయలతో తాగునీటి పనులు సమీక్ష జరపగా (గోదావరి జలాలు) 104 కిలోమీటర్ల నుండి రెండో పైపులైన్ పనులు ఇప్పటివరకు 24 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయని తెలిపారు. మరో రెండు నెలల్లో రెండో లైను పూర్తవుతుందని నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గ్రామాల్లో మునిసిపాలిటీల్లో ప్రజాప్రతినిధుల పదవి కాలం పూర్తి అవడంతో గ్రామాల్లో ప్రజాప్రతినిధులైన అధికారులైన ఇప్పుడు మీరే గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా పై



అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించి ప్రజలకు అందుబాటులో ఉండకుండా అసౌకర్యం కల్పిస్తే వారిపై చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ అమృత్ కాల్ పథకంలో 93 కోట్ల రూపాయలతో తాగునీటి పనులు సమీక్ష జరపగా (గోదావరి జలాలు) 104 కిలోమీటర్ల నుండి రెండో పైపులైన్ పనులు ఇప్పటివరకు 24 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయని తెలిపారు. మరో రెండు నెలల్లో రెండో లైను పూర్తవుతుందని అన్నారు. ఫారెస్ట్ పర్మిషన్లు ఇబ్బంది ఉంటే వెంటనే పై అధికారులతో మాట్లాడి పర్మిషన్లు వారంలో వచ్చేలా చూస్తామన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా 7200 ఉచిత నల్ల కలెక్షన్లు కొత్తవి ఇస్తున్నామన్నారు. ఈ వారంలో మొదలవుతాయని చెప్పారు. స్లం ఏరియల్ లో ఎక్కువ కలెక్షన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గ్రామాలతో కలిపి 11 ఎంఎల్డి నీరు అవసరం ఉండగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి 6ఎంఎల్డి, బుర్ర మత్తడి నుండి 1 ఎంఎల్డి, పెద్ద చెరువు నుండి 2.5 ఎంఎల్డి చొప్పున నీరు వస్తున్నాయని తెలిపారు. రెండవ లైన్ పూర్తి అవుతాయి ఎలాంటి నీటి సమస్య ఉండవు అన్నారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేశామని త్వరలో విడతలవారీగా పెండింగ్ బిల్లులు పూర్తిచేస్తామన్నారు. పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్ట్రీట్ లైట్లు, సెంట్రల్ లైట్లు పూర్తిగా ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ఫ్లడ్ లైట్ ఏర్పాటు కు 8 కోట్లు కేటాయించామని ఆ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ లేబర్ లకు సకాలంలో జీతాలు చెల్లించాలని ఆదేశించారు. సిరిసిల్ల రోడ్డు లోని గోల్డెన్ ఎన్ క్లేవ్ రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో గ్రౌండ్ ఏర్పాటు చేయాలని దానిపై పరిశీలన చేయాలన్నారు. పంచాయతీ రాజ్ అధికారులతో మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా సిసి రోడ్లు పూర్తి చేయాలని అన్నారు. అలాగే ఎస్ ఎస్ డి ఫండ్ ద్వారా 11 కోట్లు కేటాయించామని ఆ పనులు ల్యాబ్స్ కాకుండా తొందరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. అలాగే టుఫిడ్కో నిధుల ద్వారా చేసే అభివృద్ధి పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ కామారెడ్డి పట్టణానికి 33/11 కె వి సబ్ స్టేషన్ మంజూరు కావడం జరిగిందని, దీని ఏర్పాటుకు కావలసిన స్థలాలు పరిశీలించగా సరిపడేంత స్థలం లభించలేదని తెలిపారు. దీంతో వరంగల్ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డితో మాట్లాడి మెట్రోపాలిటీ నగరాల్లో తక్కువ స్థలంలో ఏర్పాటు చేసే ఇండోర్ సబ్ స్టేషన్ కామారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరగా వారు వెంటనే స్పందించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ ప్రాణహిత చేవెళ్ల ,(కాళేశ్వరం) పనులు భూ సేకరణ, ఇతరత్రా ఇబ్బందులను అడిగి తెలుసుకుని భారీ నీటిపారుదల శాఖ మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు.

# కోర్టు భవనం నిర్మాణం కోసం స్థల పరిశీలన





**అక్షర విజేత సిద్దిపేట**

జిల్లా జడ్జి మరియు జిల్లా కలెక్టర్ సంయుక్తంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు కమిటి మేరకు కోర్టు కంప్లెక్ కి 4 ఎకరాల స్థలం కేటాయించాలని దీనివల్ల న్యాయం కోసం వచ్చే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపిన విధంగా దుబ్బాక జిల్లా న్యాయ రెవెన్యూ మున్సిపల్ ఆర్ అండ్ బి ఇతర అధికారులందరూ కలిసి ఇదివరకు కేటాయించిన 1. 32 ఎకరంలలో చుట్టూ ఉన్న ప్రభుత్వ భవనాలను అవసరమైన మేరకు ఆవరణ లో గల స్థలాన్ని కుదించడమో లేక ఇక్కడ నుండి మార్చడం జరిపి అన్ని విధాల అనుకూలమైన స్థలాన్ని న్యాయస్థానం అధికారులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సర్వే అధికారులు దీనికి సంబంధించిన పూర్తి ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి శాఖ వారు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారమే కోర్టు కాంప్లెక్స్ డిజైన్ ను రూపొందించాలని తెలిపారు. అతి త్వరలో స్థలాన్ని సేకరణ పూర్తి చేసి భవన నిర్మాణం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ దుబ్బాక పట్టణంలోని పాత తహసిల్దార్ కార్యాలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు మరియు దుబ్బాక సమీకృత కార్యాలయ సముదాయాలను పరిశీలించి ఖాళీగా ఉన్న గదులలో ఇతర కార్యాలయాలకు కేటాయించేందుకు సంబంధిత అధికారులతో చర్చించాలని తాసిల్దార్ సంజీవ్ కి తెలిపారు.వీరి వెంట ఆర్డిఓ సదానందం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్ సంజీవ్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాల మైక్రో యాక్షన్ ప్లాన్‌పై శిక్షణ

**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని వ్యాధి నిరోధక టీకాల విభాగం ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాల సూక్ష్మ ప్రణాళికపై శిక్షణ కార్యక్రమాన్ని పి హెచ్ సి లోని రిపోర్టింగ్ అధికారులకు డీఎంహెచ్ వో కార్యాలయంలో రెండు బ్యాచులుగా శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో వ్యాధి నిరోధక టీకాల మైక్రో యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాల్సిన వారి జాబితా(డ్యూ లిస్ట్) ను ముందు రోజే సిద్ధం చేసి లబ్ధిదారులందరికీ సమాచారం అందించాలని తెలియజేశారు. అదేవిధంగా డ్యూ లిస్టు ప్రకారంగా వ్యాక్సిన్ ఇండెంట్ చేసుకోవాలని,పీహెచ్సీకి వచ్చిన వ్యాక్సిన్ ను



డ్యూలిస్ట్ ప్రకారంగా వివిధ ఆరోగ్య ఉప కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. ఫార్మసిస్టులు దీనిపై దృష్టి పెట్టి కోల్డ్ చైన్ మెయింటైన్ చేయాలని,ఐ ఎల్ ఆర్ లోని ఐస్ పాక్స్ కండిషనింగ్ లో ఉన్నాయా లేదా చూసుకోవాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్ సర్వ లైన్స్ మెడికల్ ఆఫీసర్ (ఎస్ ఎం ఓ) డాక్టర్ అతుల్ నెగి నిర్వహించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ అశోక్ గారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలో వ్యాధి నిరోధక టీకాలలో డ్రాప్ ఔట్లు లేకుండా చూడడం,ప్రతి లబ్ధిదారునికి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడమే కాకుండా, 100శాతం టీకాలను పూర్తి చేస్తామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పీహెచ్సీ ల నుండి వచ్చిన పర్యవేక్షణ అధికారులు,డి ఐ ఓ సిబ్బంది పాల్గొన్నారు.

**. . . గుండెపోటుతో అకాల మరణం పొందిన వైద్యునికి నివాళి**

వైద్య విధాన పరిషత్ ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ శుక్రవారం గుండెపోటుతో అకాల మరణం చెందిన డాక్టర్ శ్రీకాంత్ మృతికి సంతాప సూచకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించి తన ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 08 మందికి 11,500/- వేల రూపాయల జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట**

సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 08 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి ? 11,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# బాధిత కుటుంబానికి చెక్ పంపిణీ చేసిన పోలీస్ కమీషనర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా సారంగపూర్ వద్ద గత సంవత్సరం మార్చి 13న రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎ.ఆర్ కానిస్టేబుల్ (1277) పి. శంకర్ భార్య అయిన విజయకు గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్స్ రెన్స్ ద్వారా రూ.5 లక్షల చెక్కును పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్) కె. రామచంద్రరావు, ఎ.ఓ అనిసాబేగం, రిజర్వు ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్ ) శ్రీనివాస్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంటు షకిల్పాషా, డి.పి.ఓ సీనియర్ అసిస్టెంటు పి. రాజేశ్వర్ తోపాటు బాధిత కుటుంబ సభ్యులు హజరయ్యారు.

# మెగా జాబ్ మేళాకు భారీ స్పందన




**అక్షర విజేత గజ్వేల్ :**

గజ్వేల్ స్థానిక ప్రభుత్వ మహిళ కళాశాల లో మెగా జాబ్ మేళాను కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళా నందు నిరుద్యోగులు మరియు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ జాబ్ మేళా నందు సుమారుగా 11 వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. టెక్ మహేంద్ర, ముత్తూట్ ఫైనాన్స్, ఎల్ఐసి, శ్రీరామ్ ఫైనాన్స్ అపోలో జీపీతో, హెచ్డీఫ్సీ బ్యాంక్,ఆక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్,స్వాన్ బిజినెస్ సర్వీసెస్, చెందిన ప్రతినిధులు విద్యార్థులను ఇంటర్వ్యూ చేయడం జరిగింది.ఈ సెలక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులలో సుమారు 70 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపిక కాగా, సుమారు 118 మంది విద్యార్థులు ఇతర ఉద్యోగాలలో షార్ట్ లిస్ట్ అయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ కళాశాల నందు నిర్వహిస్తున్న జాబ్ మేళాకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇకముందు భవిష్యత్తులో కూడా తరచుగా ప్లేస్మెంట్ డ్రైవ్స్ ను నిర్వహిస్తామని తెలియజేశారు. దానికోసం విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను పెంపొందించేందుకు కళాశాల స్థాయిలో శిక్షణ ఇస్తామని తెలియజేశారు. ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ సిహెచ్ శోభారాణి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులు, నిరుద్యోగులు మంచి అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ కమల క్రిస్టియాన,శ్రీలత, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, ప్లేస్మెంట్ సెల్ కమిటీ సభ్యులు డాక్టర్ ఏ బాలచంద్రం, డాక్టర్ జె ఉమారాణి, డాక్టర్ ఏ వేణు, డాక్టర్ సరోజ, డాక్టర్ బి మురళీధర్, డాక్టర్ జయరాజు డాక్టర్ డి సుజాత.మహమ్మద్ అన్వర్, స్వర్ణ, శ్రీధర్,రమేష్ శృతి,నరేష్ మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సంఘం చిగురుమామిడి మండల అధ్యక్షులుగా తాళ్ళపల్లి భాస్కర్

**అక్షర విజేత: చిగురుమామిడి**



చిగురుమామిడి మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా తాళ్లపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి సుజాత, ఉపాధ్యక్షుడిగా బోయిన చంద్రయ్య, కోశాధికారిగా రావుల మనోహర్, ప్రచార కార్యదర్శిగా జువ్వాజి రాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేశిని జ్యోతి, మోరే మనమ్మ, గాజుల కమల, పీచు అరుణ, ఒంటెల రజిత, గట్టు మధు, ఇనుకొండ పాపయ్య, హరీష్, దోనపాటి రజిత, అందే బుచ్చి రాజమ్మ, కాటం నరసయ్య తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గంకు సంఘం సభ్యుల శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సంక్షేమానికి పాటుపడతానన్నారు. నూతన కార్యవర్గానికి, సంఘ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజ్ఞాపూర్‌లో త్రాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలి



**అక్షర విజేత గజ్వేల్ :**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో వాటర్ సమస్య తీవ్రంగా ఉండడం వల్ల బిఆర్ఎస్ నాయకులు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ కు వాటర్ సమస్యపై వినతి పత్రం అందజేసి,వారి సమస్య గురించి వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎండకాలం మొదలు కాకముందే త్రాగు నీటి సమస్య ఇలా ఉంటే,రాబోయే మండుటెండలలో త్రాగడానికి నీరు వస్తాయా అని వారి ఆవేదన వ్యక్తం చేశారు.గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధికారి వెంటనే స్పందించి ప్రజ్ఞాపూర్ గ్రామ ప్రజల నీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మర్కంటి కనకయ్య,నాలుగో వార్డ్ అధ్యక్షుడు ఎక్కల దేవి కనకరాజు యాదవ్,16 వార్డ్ అధ్యక్షులు డాకని బిక్షపతి,నాయకులు మన్నే వెంకటేష్,సాయిబాబా,కుర్రే మహేందర్ రెడ్డి,ఎల్ల శ్రీనివాస్,విట్టల్,కోపరేట్ డైరెక్టర్ మల్లేశం గౌడ్,తుమ్మ శ్రీనివాస్,డాక్టర్ రాజు,క్యాసారం కృష్ణ,ఉపేందర్,ప్రభు,షరీఫ్,యాకూబ్, బాల్రాజ్,సురేష్,రామచంద్రం, కిషన్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం

**అక్షర విజేత, మోర్తాడ్ :**

మోర్తాడ్ కమ్మర్పల్లి మండలాల్లో అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. మోర్తాడ్ మండలంలోని 348 మంది విద్యార్థులు గాని 340 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని మండల విద్యాధికారి సమ్మిరెడ్డి తెలిపారు. కమ్మర్ పల్లి మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో 446 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. కమ్మర్ పల్లి పరీక్ష కేంద్రంలో 182 విద్యార్థులు హాజరయ్యారు అలాగే హాసకొత్తూరు పరీక్ష కేంద్రంలో 39 మందికి 39 మంది హాజరైనట్టు అలాగే కోన సముందర్ పరీక్ష కేంద్రంలో 154 మంది విద్యార్థులకు 154 మంది విద్యార్థులు హాజరైనట్లు చౌటుపల్లి పరీక్ష కేంద్రంలో 126 మంది విద్యార్థులకు126 విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి ఆంధ్రయ్య తెలిపారు.

## గోటి తలంబ్రాలను పంపిణి చేసిన సిఐ సైదా

**రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి అమోఘం**
**భద్రాచల తలంబ్రాల్లో పాల్గొనడం సంతోషదాయకం**



**అక్షర విజేత గజ్వేల్:**

శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ నిర్వహిస్తున్నటువంటి భద్రాచల సీతారాముల కల్యానానికి అందించే గోటి తలంబ్రాలు శుక్రవారం రోజు సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు రామకోటి రామరాజు సిఐ సైదాకి అందజేయగా సిఐ చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అందజేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి,పట్టుదల అమోఘం అన్నారు. గోటితో వడ్లను వలిచి అందించే అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రామభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు అభినందనీయం అన్నారు.

## మోర్తాడ్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడుగా మోతే సుభాష్

**అక్షర విజేత, మోర్తాడ్ :**



మోర్తాడ్ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడిగా మోతే సుభాష్ ను శుక్లవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఏ జీవి చిన్నారెడ్డి క్యాషియర్ పుప్పాల రాజేశ్వర్ అలాగే గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పూజారి నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడితోపాటు కదలిక సభ్యులకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# అప్పులు ఆకాశంలో అభివృద్ధి పాతాళంలో

### - బిఆర్ఎస్ ఎమ్మెల్సీల వినూత్న నిరసన






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటుపై బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీలు అసెంబ్లీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీ వద్ద బి ఆర్ ఎస్ ఎంఎల్సిలతో కలిసి కవిత అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడవకముందే లక్షకోట్ల అప్పులు చేసినా ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని రాష్ట్ర అప్పులు ఘనం. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని రాష్ట్ర ప్రభుత్వం రూ లక్ష 58 ప్రశ్నించారు. అప్పులు ఆకాశంలో అభివృద్ధి పాతాళంలో అంటూ నినాదాలుచేశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరకే రూ లక్ష 58 వేల కోట్ల అప్పు చేసినప్పటికీ రాష్ట్రంలో ప్రజలకు చేసిన మేలు ఏమిటో అర్థం స్కూటీలు ఇంతవరకు ఎంతమందికి ఇచ్చారంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంకెల గారడి చేస్తోంది తప్ప ఎవరికి ప్రయోజనం లేదని అన్నారు.

# రైతుపడే కష్టం ఎంతైతే వుంటుందో... ధాన్యాన్నిగోడౌన్ నిర్వాహకులు అంతే కష్టపడవలసి వుంటుంది




### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**అక్షరవిజేత మామడ:**

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మెన్ రాయల నాగేశ్వరావు నిర్మల్ జిల్లా మామడ లక్ష్మణచందా మండలాల పరిధి లోని బోరేగావ్ గ్రామం లోని గోడౌన్ ని సందర్శించి పరిశీలన చేశారు. గోదాం నిల్వ సామర్థ్యం, వేబ్రిడ్జ్ సామర్థ్యం,రికార్డులు పరిశీలన చేసి మేనేజర్ శివరామకృష్ణ కి పలు సూచనలు చేశారు.బిహారీ హమాలీ లతో మాట్లాడి వారికి కల్పించిన మౌలిక సదుపాయాలు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బంది తో కలిసి గోదాం లో మొక్క నాటడం జరిగింది. గోడౌన్ లో బాగా కష్టపడే వారిని గుర్తించి వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు..గోడౌన్ లో నిల్వలతో పాటు వాటి నిర్వణ సక్రమంగా జరగాలని వారిని ఆదేశించారు. నిలువలపై ఎప్పటికప్పుడు రికార్డు లు సక్రమంగా నిర్వహించాలని ఆయన చెప్పారు.గోడౌన్ లలో సి.సి కెమెరాలు ఏర్పాటు సక్రమంగా వుండాలి అన్నారు..గోడౌన్ లలో ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం చేసిన,అవినీతికి పాల్పడిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు,గోడౌన్ లలో ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా గిడ్డంగుల సంస్థ మీద ఉన్న నమ్మకంతో గోడౌన్ లలో సన్న బియ్యాన్ని సివిల్ సప్లై ద్వారా నిల్వ చేస్తున్నారు,ఈ నిల్వలలో సంస్థ మీద ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు, బోరేగాం గోదాం పర్యటనకు ముందు ఆయన నిజామాబాద్ రీజన్ పరిధిలోని మేనేజర్ లతో సమావేశం నిర్వంచారు.సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇటీవల న్యూఢిల్లీ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నూరవ స్కోచ్ సమ్మిట్ అవార్డును సంస్థలో పనిచేసే అధికారులు, ఉద్యోగుల,సమిష్టి కృషితో సంస్థ కైవసం చేసుకుందన్నారు.....ఈ కార్యక్రమంలో యండి కోర్రా లక్ష్మి, జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు,యస్.సి శ్రీనివాస్,డిఈ శ్రీనివాస్,ఆర్.యం రాజ్యలక్ష్మి, గోడౌన్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు..

# ఎండిపోయిన పంట పొలాలకు. వెంటనే నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి!

### జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్!!



**అక్షర విజేత శివంపేట.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాసంగి పంటకు ఎండిపోయిన పొలాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా శివంపేట మండలం పంబండ ఉసిరిక పల్లి,శంకర్ తండా, గ్రామాలలో వరి ఎండిపోయిన రైతుల పొలాలను పరిశీలించడం జరిగింది.రైతులు వ్యవసాయ మీదనే ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు కాబట్టి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరుచున్నాము. ఒక ఎకరాకు 30000 పెట్టుబడి పెట్టి చేతికి వచ్చిన పంట ఎండిపోవడంతో రైతులు బిక్కుబిక్కుమని ఏడుస్తున్నారు. కుటుంబాన్ని రైతంగం మీదనే ఆధారపడి జీవన గడుపుకునే రైతులకు దిక్కుతోచని స్థితిలో రోడ్డుపైన పడే పరిస్థితి వచ్చింది.

రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ పూర్తిగా చెల్లించాలని రైతు భరోసా ఇప్పటివరకు మూడు ఎకరాల వరకే చెల్లించగలరని మిగతాది కూడా 10 ఎకరాల వరకు రైతుకు రైతు భరోసావెంటనే అందించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పంట పొలాలు పరిశీలించడం జరిగింది.ప్రభుత్వం వెంటనే సందేశించి జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చి రెండు మూడు రోజుల్లో పంట పొలాల పరిశీలించి ఒక రైతుకు ఎకరానికి 30 వేల నష్టపరిహారం చెల్లించాలని మెదక్ జిల్లా సంఘం తరఫున రైతుల తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కార్యవర్గం సభ్యులు రైతులు ఉన్నారు.ఏర్పుల బాసయ్య నాగన్న మల్లేష్ ఏ నరసింహులు అక్క మొల్ల కుమార్ యాదవ్ నాగనోళ్ల చిన్న మల్లేష్ నాగనోళ్ల ఆంజనేయులు ఉసిరిక పల్లి శంకర్ తండా శంకర్ నాయక్ ఫుల్ సింగ్ నాయక్ ఈరా నాయక్ రైతులు పాల్గొన్నారుసుమారు 20 మంది రైతుల పొలాలు పరిశీలించడం జరిగింది.



# కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ వెంటనే పెంచాలి



- 15 నెలలు గడుస్తున్నా కానీ పెన్షన్ పెంపు ఊసే లేదు .
- కాంగ్రెస్ ప్రభుత్వానికి దివ్యాంగులు అంటే చిన్న చూపు
- పెన్షన్ పెంచని యెడల రాష్ట్రంలో ఎక్కడికక్కడ రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తాం
- టీజీడీజెఎసి గౌరవ అధ్యక్షులు దండు శంకర్, అధ్యక్షుడు చిట్టెల సంపత్

**అక్షర విజేత గజ్వేల్:**

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు దండు శంకర్, అధ్యక్షుడు చిట్టెల సంపత్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దివ్యాంగులకు రూ.4016 పెన్షన్ ను రూ. 6016 కు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దివ్యాంగులు అంటే ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట నిలబెట్టుకొని దివ్యాంగులకు పెన్షన్ పెంచడం జరిగింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పెన్షన్ ను పెంచకుండా కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు పింఛన్ పెంచని యెడల రాష్ట్రంలో ఎక్కడికక్కడ రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిజిడిజెఎసి గౌరవ సలహాదారులు బొంగోని శ్రీశైలం, ఉపాధ్యక్షులు కేమ్మసారం అశోక్, అరికెలా సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి అంజయ్య, కోశాధికారి గూడూరు బాబు మహిళా విభాగం అధ్యక్షులు లావుడ్య సరిత, ప్రధాన కార్యదర్శి బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు..





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

సిరిసిల్ల మున్సిపాలిటీలో ప్రజారోగ్య విభాగంలో పని చేసి మరణించిన వారి వారసులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన సిరిగిరి నర్సింహులు అనే ఉద్యోగి అనారోగ్య కారణాలతో 2020 సంవత్సరంలో మరణించగా, వారి కుమారుడు సిరిగిరి రాజుకు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. అలాగే అదే విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వర్తించిన నగునూరి నాంపల్లి అనారోగ్య కారణాలతో 2023 సంవత్సరంలో మరణించగా అతని భార్య నగునూరి లత కు ఉద్యోగ నియామక పత్రం కలెక్టర్ అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండగా, శు క్రవారం నియామక పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు...**
**ప్రభుత్వ ఆర్డర్ల పురోగతి పై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.**





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

సిరిసిల్ల జిల్లా చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్లను నిర్ణిత సమయంలో వస్త్ర ఉత్పత్తులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆర్డర్ల పురోగతి పై సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ సమగ్ర శిక్ష శాఖ, సంక్షేమ శాఖలకు సంబంధించి ప్రభుత్వం వస్త్ర పరిశ్రమకు అందించిన ఆర్డర్ల వస్త్ర ఉత్పత్తిని నిర్ణీత సమయంలో పూర్తిచేసి సప్లై చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి సంబంధిత ఆర్డర్ ను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద చీరల పంపిణీ కోసం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలకు వచ్చిన ఆర్డర్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో గడువులోగా ఉత్పత్తి చేసి సప్లై చేయాలని అన్నారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ అధికారి రాఘవరావు, టెస్కో ప్రతినిధి శంకరయ్య, వస్త్ర పరిశ్రమ వ్యాపారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వాహనాల అద్దాలకు బ్లాక్ ఫిల్మ్ పెడితే చర్యలు: ఏసిపి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

వాహనాలకు బ్లాక్ ఫిల్మ్ పెడితే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎసిపి నారాయణ హెచ్చరించారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని జిజికళాశాల సమీపములో నిర్వహించిన వెహికల్ చెకింగ్ లో ఒక కారు బ్లాక్ ఫిల్మ్ కలిగి వుండడం గమనించి కారు బ్లాక్ ఫిల్మ్ (టింట్) ను తొలగించి చాలాన్ విధించారు. మళ్లీ కారుకు బ్లాక్ ఫిల్మ్ వేయరాదని ఏసిపి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎసిపితోపాటు సి ఐ ప్రసాద్ ఉన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**అక్షర విజేత గరిడేపల్లి**

మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ తెలిపారు.శుక్రవారం నుండి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయని,ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు.ఈ ఏడాది మొత్తం 8 పాఠశాల నుంచి

235 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు.వీరి కోసం మండల వ్యాప్తంగా రెండు సెంటర్లో ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ లు,ఇద్దరు సెట్టింగ్ స్క్వాడ్ లు,ఇద్దరు చీఫ్ సూపర్డెంట్స్,ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు ఇన్విజిలేటర్లు 13 మంది,పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పర్యవేక్షించారు.పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాలులోకి అనుమతించారు. స్పెషల్ ఆఫీసర్,ఎమ్మార్వో,డిప్యూటీ ఎమ్మార్వో,ఎస్ఐ,ఎంపీడీవో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

# 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్

**మండల తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్**



**అక్షరవిజేత ,చిన్నంబావి :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ సందర్భంగా మొదటి రోజు చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి పరీక్ష సెంటర్లును వనపర్తి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మరియు చిన్నంబావి మండల తహసిల్దార్ మహ్మద్ ఇక్బాల్ పరీక్ష సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గణేష్ కుమార్ పెద్దదగడ గ్రామంలోని పరీక్ష కేంద్రానికి సంబంధించిన పూర్తి వివరాలు జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ కి మరియు తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ కి పూర్తి సమారాచారం తెలియజేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 194 మందికి గాను 194 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాలలో చీఫ్ సూపర్డెంట్లు ఆనంద్ రెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంఈఓ గణేష్ కుమార్, ఆధ్వర్యంలో ఎలాంటి మాస్ కాపీకి పాలపడకుండా చెకింగ్ చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. ఇట్టి కేంద్రాలలో విద్యార్థులకు అందుబాటులో వైద్య శాఖ ద్వారా ఎమర్జెన్సీ కోసం వైద్య శాఖ ద్వారా హెల్త్ అసిస్టెంట్ మరియు ఏఎన్ఎం ల అందుబాటులో ఉంచి మందులు విద్యార్థులకు అవసరమైన ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ మందులు అందుబాటులో ఉంచారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి మాస్ కాపీకి పాల్పడకుండా, ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించే విధంగా పూర్తి బందో బస్తు ఎస్ఐ మూలే జగన్మోహన్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ అధికారులను ఎంఈఓ కి, తహసిల్దారు కి, ఎస్సై కి సూచన ఇస్తూ ఎలాంటి అసాంఘిక సంఘటన జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచనలు ఇవ్వడం జరిగింది.

# మొదటిరోజు పది పరీక్షలు ప్రశాంతం

**అక్షర విజేత కృష్ణ**

కృష్ణ మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా,ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాలంలో 280 మొత్తం విద్యార్థుల హాజరయ్యారు ఉదయం తొమ్మిదిన్నర నుంచి పరీక్ష ప్రారంభం కాగా గంట ముందే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చీఫ్ సూపర్డెంట్ కాజా అమీరుద్దిన్ తెలిపారు పరీక్ష కేంద్రంల వద్దా ఎలాంటి అవాంఛాయనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నవీద్ పోలీస్ సిబంది పర్యవేక్షించారు.

## పేకాట స్థావరం పై సిద్దిపేట పోలీసుల దాడి

**రూ.9,480/- వేలు 03 మొబైల్ ఫోన్లు,స్వాధీనం**



**అక్షర విజేత సిద్ధిపేట**

త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్కటూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారనినమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు,త్రీ టౌన్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు మరో ముగ్గురు పారిపోయినారు.వారి వద్ద నుండి 9,480/- వేల రూపాయలు, 03 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు.త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.పేకాట ఆడిన వారి వివరాలుపెరుగు కిష్టయ్య తండ్రి ఐలయ్య, నివాసం వెలికట్ట, లెంకలా కనకయ్య తండ్రి భూపతి, నివాసం పొన్నాల,వల్లపు కనకయ్య తండ్రి కొండయ్య, నివాసం మర్పడుగా,మహమ్మద్ నహీం తండ్రి శఫయుద్దీన్, నివాసం దుద్దెడ.పారిపోయిన వారి వివరాలు,రాము, నివాసం నాంచారు పల్లి,కిషన్ గ్రామం వెల్కటూర్,చారి, నివాసం సిద్దిపేట, ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు,పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో,ఇళ్ళల్లో పేకాట,బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైనకార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్ష




**అక్షర విజేత ,గణపురం:**

గణపురం మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ఉదయం 9:30 గంటల కు ప్రారంభమై మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరిగాయి. గణపురం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ పరీక్షా నిర్వహణను పర్యవేక్షించారు. గణపురం మండలంలో రెండు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలకు హాజరైనారు. మండలంలో రెండు సెంటర్లో కలిపి 360 మంది విద్యార్థులకు గాను 359 మంది హాజరైనారని ఒక్కరూ హాజరు కాలేదని తెలిపారు.

## శివాజీ మహారాజ్ విగ్రహానికి 20 వేలువిరాళం అందజేసిన పిఎసిఎస్ చైర్మన్! చింతల వెంకట్రాంరెడ్డి!!

**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేటమండల కేంద్రంలోని చిన్న గొట్టుముక్కుల గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివాజీ మహారాజ్ విగ్రహానికి తన సొంత నిధులతో 20,000/-లు విరాళం శివాజీ యూత్ కి అందజేసిన శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి . ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు మరియు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ... ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థకు కీలకమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణపై రాజకీయ నాయకుల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఓటరు జాబితాలో డబల్ ఎంట్రీల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొంతమందికి ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులను జాతీయ ఓటర్ సర్వీస్ పోర్టల్ వివరాలు పరిశీలిస్తూ పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం 4 సార్లు ఓటర్ జాబితా సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజాప్రతినిధుల చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం ఓటర్ నమోదు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే నేరమని, మోసపూరిత ఉద్దేశాలతో రెండు చోట్ల ఓటు హక్కు కల్గి ఉండే ఓటర్ల వివరాలు ఆదారాలతో అందిస్తే తప్పనిసరిగా విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటి పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 30 వేల 157 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 47 వేల 977 మంది మహిళా ఓటర్లు, 38 మంది ఇతరులు మొత్తం 4 లక్షల 77 వేల 182 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ వివరాలు నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని, లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు ఫిర్యాదులు సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాధాబాయి, రాజేశ్వర్, భాజాపా పార్టీ ప్రతినిధి నాగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సంపత్, భారస పార్టీ ప్రతినిధి రాజన్న, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి రమేష్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి రమణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బంది రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతులు పోలీస్‌లకు మరింత బాధ్యతను పెంచుతాయి..

**పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి...**
**హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన బి.శ్రీనివాస్...**
**అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే...**



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

పదోన్నతులు పోలీస్ లకు మరింత బాధ్యతను పెంచుతాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బి. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా పదోన్నతి ని పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన బి శ్రీనివాస్ ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్.ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## స్వచ్ఛధనం, పచ్చధనం పై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన..

**అక్షర విజేత, రుద్రంగి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

రాజన్న సిరిసిల్లా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళాబృందం స్వచ్ఛదనం - పచ్చదనం పై సాంస్కృతిక కళా ప్రదర్శనను ఇచ్చారు. చెట్లు మానవ జాతి మనుగడకు మూలమని, ప్రాణ వాయువును అందించే చెట్లను ప్రతి ఒక్కరూ పెంచాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, బట్ట సంచులను వాడాలని, ఇంటి చుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అలాగే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరువేరు చేసి అందించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరుతగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చొప్పదండి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్

**అక్షర విజేత,చొప్పదండి:**

చొప్పదండి మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ గా మామిడాల సురేందర్ కార్యాలయంలో శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఇంతకుముందు చొప్పదండి ఎస్సైగా పనిచేసిన గొల్లపల్లి అనూష కరీంనగర్ కమిషనరేట్కు అటాచ్ అయ్యారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చొప్పదండి మండల ప్రజలు శాంతి భద్రత కోరారు



## స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకట్**



**అక్షర విజేత గజ్వేల్**

శుక్రవారం రోజు బహుజన్ సమాజ్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ సాయి సమీక్ష సమావేశం జిల్లా కార్యదర్శి కొండనోళ్ళ నరేష్ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ కేంద్రంలో నిర్వహించడంజరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కుల వెంకట్ అతిథులుగా జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్, ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్ హాజరయ్యారు.ఈ సమావేశం లో ముఖ్య అతిథి రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకట్ మాట్లాడుతూ ఈ దేశంలో బహుజన మహనీయుల ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తున్న ఏకైనా పార్టీ బీఎస్పీ పార్టీ అని,కాబట్టి మహనీయుల పార్టీ గ్రామ గ్రామాన బలపరుస్తూ స్థానిక సంస్థ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విధంగా నాయకులు అందరూ సన్నద్ధం కావాలని ఆ దిశగా నిరంతరం ప్రజల్లో ఉండి, ప్రజల సమస్యల పైన పోరాడుతూ పార్టీని బలోపేతం చేయాల నిసూచించారు.అదేవిధంగా గజ్వేల్ నియోజకవర్గ నూతన అధ్యక్షుని గా కొమ్ము చంద్రంని జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్, రాష్ట్ర కమిటీ నాయకుల మరియు జిల్లా కమిటీ సమ క్షంలో నియమించడం జరిగింది.ఈ సమావేశంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, కోశాధికారి ఆశని కనుకప్రసాద్, మార్కుక్ మండల ఉపాధ్యక్షులు తెడ్డు నవీన్, నాగరాజు బీవీఎఫ్, పరమేష్ బివిఎఫ్, ప్రసాద్ మౌర్య, కోడిసెల రవి,నాగులపల్లి నరేష్,కొండనోళ్ళ ప్రవీణ్,గణేష్,నవీన్ యశ్వంత్ పలువురు నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఒకే దేశం.. ఒకే ఎన్నిక పై బిజెపి వర్క్ షాప్





**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక బిజెపి కార్యాలయంలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో ఒకే దేశం.. ఒకే ఎన్నిక.. అంశంపై ఆ పార్టీ శ్రేణులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేవైఎం అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా వ్యయం తగ్గి పరిపాలన సామర్థ్యం పెరుగుతుందని ఓటర్ అలసట తగ్గి మెరుగైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాకేష్, మండల కన్వీనర్ పెరుక గంగరాజు, కో కన్వీనర్లు షిరిడి మల్లేశం, పరుశరాములు, నాయకులు హన్మయ్య చారి, చింతకుంట సాగర్, చింతకుంట గంగాధర్, చింతకుంట శ్రీనివాస్, లోకోజు సతీష్, మట్కం మల్లేశం, నరేష్ మోత్కుపల్లి రాజశేఖర్, సుధాకర్, పతిపాక శ్రీనివాస్, కమలాకర్, చిర్రం తిరుపతి, సిరికొండ తిరుపతి, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం..

**నేలకొరిగిన వరి పంట...**
**ఆందోళనలో రైతన్నలు...**



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం కురిసిన అకాల వర్షానికి పంట పొలాలు దెబ్బతిని రైతులకు అపార నష్టం వాటిల్లింది. అకాల వర్షంతో పాటు స్వల్ప వడగండ్ల వాన కురవడంతో చేతి కందిన పంట కాస్త నేలకొరిగింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో అకాల వర్షం, వడగల్ల వానతో పంట దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం ఇలాంటి సమయంలో రైతులకు ఎలాంటి నష్ట పరిహారాన్ని అందించలేదని వాపోయారు. కనీసం ఈ ప్రభుత్వమైనా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించాలని కోరుతున్నారు.



## భూలక్ష్మి అమ్మవారి జాతర మహొత్సవంలో పాల్గొన్న సంఘ సేవకులు! తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్న భూలక్ష్మి అమ్మవారి జాతర మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం భూలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తను ఘనంగా శాలువతోసన్మానించారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ శివంపేట గ్రామ దేవత భూలక్ష్మి అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు మరియు భూలక్ష్మి అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన టూ టౌన్ ఎస్ఐ రాజేశం



**అక్షర విజేత సిద్ధిపేట**

రోడ్డు ప్రమాదం జరిగి రోడ్డుపై పడిన వ్యక్తిని గమనించి అతని వద్దకు వెళ్లి 108 అంబులెన్స్ పిలిపించి బంధువులకు సమాచారం అందించి ఆసుపత్రికి పంపించి మానవత్వాన్ని చాటిన టూ టౌన్ ఎస్ఐ రాజేశం కు కృత కృతజ్ఞతలు తెలిపిన వారి కుటుంబ సభ్యులు రాజేశం ఎస్ఐ గతంలో దుబ్బాక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సమయంలో 16 తారీకు -01 నెల -2024 నాడు 4:00 సమయంలో చింత జగదీష్ గ్రామం ముచెర్ల చెందిన వ్యక్తి దుబాక నుండి తన ఉరికి తా మోటార్ సైకిల్ పై వెళుతున క్రమమలో దుబ్బాక మనడలంలోని చికోడు గ్రామ శివారులో రోడ్ పైన ఒక పశువు అడ్డం రాగ చింత జగదీష్ కి బలమైన గాయాలు తగిలి స్పృహతప్పి కిందపడిపొగ అదే సమయంలో అటు వైపు వేలుచున్న జి.రాజేశం,ఎస్ఐ చూసి అతనికి శ్వాస వచ్చేలా చేసి వెంటనే దుబ్బాక హాస్పిటల్ కి చికిత్స కోసం పంపినారు. అప్పటినుండి చికిత్స పొందుతూ ఇ మద్యనే సంపూర్ణ ఆరోగ్యవంతుడై హాస్పిటల్ నుండి బయటకు వచ్చినాడు, ఆరోజు ఆ సమయంలో రాజేశం ఎస్ఐ సమయానికి స్పందించి మానవత్వాన్ని చాటి హాస్పిటల్ కి పంపడం వల్లనే శుక్రవారం రోజు చింత జగదీష్ ప్రాణాలతో హాస్పటల్ నుండి తిరిగి వచ్చాడని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసి శుక్రవారం రోజు టూ టౌన్ పోలీస్ స్టేషన్కు ఇన్స్పెక్టర్ ఉపేందర్ సమక్షంలో రాజేశం ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంచారు.

# భారీ వర్షానికి విరిగిన చెట్లు..



**రహదారికి అడ్డుగా పడన చెట్లను తొలగించిన పోలీసులు...**
**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండల వ్యాప్తంగా శుక్రవారం కురిసిన భారీ వర్షానికి చందుర్తి – రుద్రంగి ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడడంతో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, పోలీస్ సిబ్బందితో కలిసి రోడ్డుపై పడిన చెట్లను తొలగించారు. సకాలంలో స్పందించి వర్షంలో సైతం రోడ్డుపై పడిన చెట్లను తొలగించడంతో శభాష్ పోలీస్ అంటూ పలువురు అభినందిస్తున్నారు.

## భగత్ సింగ్ 94వ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ




**అక్షర విజేత, మోర్తాడ్ :**

కమ్మర్పల్లి మండల కేంద్రంలోని సి పి ఎం ఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం కామ్రేడ్ భగత్ సింగ్ 94వ వర్ధంతి పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బి అశోక్ మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ 23 సంవత్సరాలకే ఆనాడు ఉన్న బ్రిటిష్ సోమరాజ్యవాదులు ఉరితీశారు తన స్ఫూర్తిని ఈనాడు విద్యార్థి యువకులు ఆ యొక్క ఉద్యమ స్ఫూర్తిని ఉనికిపుచ్చుకొని సమ సమాజ మార్పు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తెక్క సురేష్, కిషన్ రాజ గౌడ్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు

## భూలక్ష్మి అమ్మవారి జాతర మహొత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.! పులిమామిడి నవీన్ గుప్తా !!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్న భూలక్ష్మి అమ్మవారి జాతర మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. అనంతరం భూలక్ష్మి అమ్మవారి జాతర ఉత్సవ కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తను ఘనంగా శాలువతోసన్మానించారు. ఈ సందర్భంగా పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ శివంపేట గ్రామ దేవత భూలక్ష్మి అమ్మవారి దయవల్ల గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి నవీన్ గుప్తా యువసేన సభ్యులు మరియు భూలక్ష్మి అమ్మవారి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు సంఘం



**రాజన్న సిరిసిల్ల**

జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారి మహేష్ బి. గీతే ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం హెచ్-143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, టెంజు అధ్యక్షులు యిరుకుల ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ని శాలువాతో ఘనంగా సత్కరించి, పూల మొక్కను అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులకు పోలీసులకు అవినాభావ సంబంధం ఉంటుందని అన్నారు. ప్రజా సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల పలు సమస్యలతో పాటు వివిధ అంశాలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సామల్ల గట్టు తోపాటు వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## చలివేంద్రం ఏర్పాటు

**అక్షరవిజేత, రాయికల్:**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో 2013-14 వ సం: 10వ తరగతి విద్యార్థుల బ్యాచ్ లో చదువుకున్న మిత్రుడు కీ.శే. మామిడి వినీత్ జ్ఞాపకార్థం ఆయన మిత్రబృందం ఆధ్వర్యంలో గ్రామంలోని బస్టాండ్ లో మరియు వారు చదువుకున్న పాఠశాల ముందు చలివేంద్రాన్ని వినీత్ తల్లిదండ్రుల చేతుల మీదుగా శుక్రవారం రోజున ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజలకు, విద్యార్థులకు దాహం తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మా మిత్రుడు జ్ఞాపకార్థంగా మా కు చాలా సంతోషకరం తృప్తిగా ఉందని వినీత్ స్నేహితులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సీనియర్ రాజకీయ నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్ పోరు బాట పాదయాత్రలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుండి రాజ్ భవన్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర శుక్రవారం రెండవ రోజుకు చేరుకుంది పాదయాత్రలో పాల్గొన్న మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం బాధాకరమని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట పాదయాత్రలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొంటున్నారని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

**చందుర్తి సీఐ జి. వెంకటేశ్వర్లు...**




**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ఈతకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని చందుర్తి సిఐ జి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో సెలవులు రావడంతో పిల్లలు ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువలు, బావులు, వాగుల వద్దకు వెళుంటారు. అలాంటప్పుడు అనుభవం ఉన్న ఈత వచ్చిన వారి సమక్షంలోనే ఈత నేర్చుకోవాలని అన్నారు. పిల్లలు ఆడుకుంటూ ఈతలకు వెళ్లే అవకాశం ఉంటుందని ఈత రాక పిల్లలు నీటిలో మునిగి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ముదిరాజ్ లను డిసిడి నుంచి బీసీ-ఏకు మార్చాలి..

**ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు తుపాకుల రవి...**
**ముందస్తుగా అరెస్ట్ చేసిన పోలీసులు...**



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ముదిరాజ్ లను డిసి-డి నుంచి బీసీ-ఏ కు మార్చాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు తుపాకుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పిలుపునిచ్చారు. ఈ విషయమై పలువురు నాయకులను కలిసే క్రమంలో రవి ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ముదిరాజుల స్థితిగతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ కి మార్చే వరకు పోరాడుతామని అన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా 2003 - 2004 పదవ తరగతి బ్యాచ్..

**రూ.50 వేల ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు...**



**అక్షర విజేత, రుద్రంగి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

స్నేహితులంటే చదువు వరకే పరిమితం కాదు. వారి కష్టసుఖాల్లో కూడా భాగం అవ్వాలని నిరూపించారు 2003 - 2004 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పడాల శ్యామ్ అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం ఆటో బోల్తా పడిన ఘటనలో తీవ్ర గాయాలపాలై మంచానికే పరిమితమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న అతని స్నేహితులు 2003 - 2004 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారి కుటుంబానికి అండగా నిలిచారు. శ్యామ్ ది నిరుపేద కుటుంబం కావడంతో అతని స్నేహితులందరూ కలిసి శ్యామ్ కుటుంబానికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆపద సమయంలో తనతో కలిసి చదువుకున్న స్నేహితులు అండగా నిలిచినందుకు శ్యామ్ భావోద్వేగానికి లోనయ్యాడు. శ్యామ్ ది నిరుపేద కుటుంబం అని ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఆదుకోవాలని అతని స్నేహితులు కోరారు. ఈ కార్యక్రమంలో సామ మోహన్ రెడ్డి, గణేష్, ప్రదీప్, వెంకటేష్, సంతోష్, జలందర్,కిశోర్, నరేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలకు నగదు అందజేత

**అక్షర విజేత, గణపురం:**



గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఏప్రిల్ ఆరవ తారీకు ఆదివారం నిర్వహించనున్న సీతారాముల కళ్యాణం కొరకు గణపురం వాస్తవ్యులు విశాఖపట్నంలో వెహికల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న తాళ్లపల్లి కిరణ్మయి రాజన్న దంపతులు స్వామివారి కళ్యాణానికి ముత్యాల తరంబ్రాల కొరకు 10116 రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధనకి అందజేయడం జరిగింది.రాజన్నమాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించనున్న సీతారామ కళ్యాణానికి ముత్యాల తలంబ్రాల ను పంపిస్తానని తెలపడం జరిగింది. గణపురం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు మేడిపల్లి ప్రమీల కొమరయ్య జ్ఞాపకార్థం కుమారులు శ్రీనివాస్,శ్రీకాంత్ ఆలయ అభివృద్ధి కొరకు10116 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులకు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డవారికే సముచిత ప్రాధాన్యం

**నామినేటెడ్ పదవులకు ఆశావాహులెవరూ నిరాశ పడవద్దు**
**సమిష్టి నిర్ణయం మేరకే నామినేటెడ్ పదవులు**
**పాపన్నపేట మండలంలో పార్టీ పనితీరు భేష్...సంతృప్తికరం**
**గ్రూపు రాజకీయాలు పార్టీకి నష్టం**
**పాపన్నపేట మండల కాంగ్రెస్ నాయకులతో మైనంపల్లి హనుమంతరావు**



**అక్షరవిజేత,పాపన్నపేట**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి మొదటి ప్రాధాన్యతలో సముచిత స్థానం కల్పిస్తామని, త్వరలో భర్తీ చేయబడే నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న వారెవరూ నిరాశ చెందొద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు భరోసా కల్పిస్తూ క్యాడర్ కు దిశానిర్దేశం చేశారు. ఇటీవల ఏడుపాయల చైర్మన్ పదవికి, అదేవిధంగా పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి సంబంధించి పలు పత్రికలలో కథనాలు వచ్చిన నేపథ్యంలో శుక్రవారం నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న వారు, మండల ముఖ్య నాయకులు కొంపల్లిలోని మైనంపల్లి హనుమంతరావు నివాసానికి వెళ్లారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు మండల నాయకులతో సమాలోచనలు జరిపి పార్టీ బలోపేతంపై క్యాడర్ కు దిశా నిర్దేశం చేసినట్లు సమాచారం. నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారు నిరాశ చెందొద్దని, పార్టీలో కష్టపడే వారికి సముచితస్థానం ఉంటుందని మైనంపల్లి హన్మంతరావు భరోసా ఇచ్చారు. రాబోయే 15 రోజుల్లో పాపన్నపేటలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి,అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని సమిష్టి నిర్ణయం మేరకే నామినేటెడ్ పదవుల పైన ప్రకటన చేయనున్నట్లు హన్మంతరావు క్యాడర్ కు స్పష్టం చేశారు. గ్రూప్ రాజకీయాలు పార్టీకి నష్టాన్ని చేకూరుస్తాయన్నారు. పాపన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ పనితీరు బాగుందని కితాబిచ్చారు. పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యమత్యంతో ఉంటారని గుర్తు చేశారు. గ్రూపు రాజకీయాలు పార్టీకి నష్టాన్ని కలిగిస్తాయని, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం మంచిది కాదని, సమన్వయంతో సమిష్టిగా అందరూ ఏకతాటిపై ఉంటూ పార్టీ ఆదేశాల మేరకు నడుచుకోవాలన్నారు.

ఆశావాహులు నిరుత్సాహపడకుండా, పదవులను ఆశించేవారు తమకు పేర్లు ఇవ్వాలని అన్నారు. రాబోయే కాలంలో మరిన్ని పదవుల భర్తీ ఉంటుందని, నాయకులు, కార్యకర్తల సేవలు పార్టీ గుర్తించి వారి ప్రాధాన్యతను బట్టి సముచిత స్థానం ఇస్తుందని మైనంపల్లి హన్మంతరావు హామీ ఇచ్చినట్లు తెలిసింది. త్వరలో రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల దృష్ట్యా పార్టీ పటిష్టతకు ప్రతీఒక్కరూ కంకణబద్ధులై సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు మైనంపల్లి హన్మంతరావు మార్గానిర్దేశనం చేశారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ సమావేశం

**మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం**
**నూతన కమిటీ అధ్యక్షుడు బండారి శంకర్**
**ప్రధాన కార్యదర్శిగాన ముడుమాల శ్రీకాంత్ ముదిరాజ్**

**అక్షర విజేత రాజేంద్రనగర్**



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షుడు బండారి శంకర్

ప్రధాన కార్యదర్శిగా ముడుమాల శ్రీకాంత్ ముదిరాజ్ ఎన్నుకున్నట్లు రాజేంద్రనగర్ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కే కృష్ణమాచారి మాజీ కమిటీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్ కే యాదయ్య అడిగే అర్జున్ భంగి శ్రీను రఘుగౌడ్ సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో శివరాంపల్లి కి చెందిన బండారి శంకర్ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజేంద్రనగర్ కు చెందిన ముడుమాల శ్రీకాంత్ ముదిరాజ్, కోశాధికారు లు గా పుంజాల శ్రీనివాస్ గౌడ్, వి చందు మీడియా సెల్ కన్వీనర్ గా బుడిగెల బాబురావు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బండారి శంకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం అని సంక్షేమ అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానని ఆయన చెప్పుకొచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడలు నడవాల్సిన అవసరం ఉందన్నారు.వారు మరగదర్శకాల కోసం నిరంతర కృషి చేస్తానని మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా వ్యవస్థ కోసం ఎంతగానో కృషి చేశారని నేడు మనం స్వేచ్ఛగా చదువుకుంటున్నామంటే మహాత్మా జ్యోతిరావు పూలే కారణమన్నారు.అందుకే ప్రతి ఒక్కరు మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు

# జోరుగా అక్రమ ఇసుక రవాణా

**రాత్రి పగలు లేకుండా అక్రమ ఇసుక రవాణా**
**నూతన తాహసిల్దార్ వేణుగోపాల్ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేనా..?**



**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతాల గ్రామాల నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది. గత కొన్ని నెలల నుండి అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ రవాణా సాగుతుంది. అక్రమార్కులు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని విమర్శిస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్న ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వందలాది ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. నూతన తహసిల్దార్ వేణుగోపాల్ అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేనా వేచి చూడాల్సిందే.

# వ్యవసాయ కూలీలకు మజ్జిగ పండ్లు పంపిణీ చేసిన విద్యార్థులు

**సీఎంఆర్ ఐటి కళాశాల ఆధ్వర్యంలో విజ్ఞాన విహారయాత్ర**



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్ధిపేట జిల్లా ములుగు మండలం నాగిరెడ్డి పల్లి గ్రామ వ్యవసాయ పంట పొలాలలో శుక్రవారం సిఎంఆర్ ఐటి కళాశాల జేఎన్టీయూ హైదరాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు విజ్ఞాన విహారయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామ వ్యవసాయ దారులతో మమేకమై ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం సీఎంఆర్ కళాశాల వారి సౌజన్యంతో వ్యవసాయదారులకు చల్లని మజ్జిగ,పండ్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ సీఎంఆర్ ఐటి కళాశాల ఆధ్వర్యంలో చదువుతోపాటు విజ్ఞానం సామాజిక సేవ లక్ష్యంగా విజ్ఞాన విహారయాత్ర నిర్వహిస్తూ, మారుమూల గ్రామాల్లోని రైతులతో, రైతు కూలీలతో ఒక రోజు గడపడం చాలా సంతోషంగా ఉందని ఈ నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు మాపట్ల చూపించిన ప్రేమ అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జంగారెడ్డి , ప్రిన్సిపల్ జి మధుసూదన్ రావు, ఎస్ ధనలక్ష్మి, కోఆర్డినేటర్ విజయ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# పేకాట స్థావరం పై దాడి

**అక్షర విజేత గరిడేపల్లి**

పేకాట స్థావరం పై పోలీసులు దాడి చేసి పలువురు వ్యక్తులను పట్టుకున్న సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి గ్రామ శివారులో జరిగింది. స్థానిక ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండల కేంద్రంలోని పలుగురాయి డొంక దారిలో కొంతమంది వ్యక్తులు చిత్తు, బొత్తు (అందరు-బహరు) ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అక్కడికి వెళ్ళి పేకాట స్థావరం పై దాడి చేయగా రామిరెడ్డి, షేక్ సాదికీ,రాజేష్,అరవింద్, అనిల్,లింగరాజు లను పట్టుబడ్డారని , వారి నుంచి మూడు బైక్ లను, ఐదు మొబైల్ ఫోన్ లను,3490 రూపాయలను సీజ్ చేసి వారి పై కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేయడం జరుగుతుందని యస్ ఐ తెలిపారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com




జానపదాలు, పల్లెటూరి మాటలు.. నిండా పాతికేళ్లు కూడా లేని పిల్లలు ఆడుతూ పాడుతూ అందరినీ అలరిస్తున్నారు. సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని సోషల్ మీడియాని షేక్ ఆడిస్తున్న "రాను.. నే రానూ బొంబాయికి రానూ" పాటలో మాటలు చూశారా? అదే విన్నారా?!..

ఒక ప్రైవేటు ఆల్బమ్ అయినా సరే.. దానిలో పల్లెటూరి మాటలు చాలా సరదాగా ఎంతో గొప్పగా ఉన్నాయి.. ఆ జనాపదాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

అద్దాల మేడలున్నాయే
మేడల్లా మంచి చీరలున్నాయే
చీరంచు రైకలున్నాయే
కొనిపిస్తా నాతో బొంబాయి రాయే

రాను నే రాను
రాను బొంబాయికి రాను
రాను బొంబాయికి రాను...

రాయే రాయే పిల్ల
నీ కంటి మీద రెప్పనయ్యి కడదాకా తోడుంటా

రాను రాను పోలగా
మా ఇంటి పేరు ముంచలేను నీ వల్ల మంటల్లా

పల్లెటూరి పడుచు పిల్లవే
పట్నమంతా నీ కంటగడతనే
మా పాలమూరి పంచ వస్నేవే
పైస కట్నం నేనొల్లనంటినే

అయినా రాను నే రాను
రాను గా హైదరాబాదు
నా పానమీడికెళ్లి యాడిపోదు

నే రాను గా హైదరాబాదు
నా పానమీడికెళ్లి యాడిపోదు

రాయే రాయే పిల్ల
రచ్చమాని చచ్చిపోని నా ప్రేమ
చూడు గుండెల్లా

కానీ కానీ పోలగా
కంచేదించి ప్రేమవంచి
అడుగైతా నీ అడుగుల్లా

సామీ నా సామీ
సామీ నా బంగారు సామీ
నే తెంపబోను నీకిచ్చిన హామీ..



## సినిమా పాటలకు ఎక్కడా తగ్గలేదు..

రాము రాథోడ్ అనే అబ్బాయి, ప్రభ అనే అమ్మాయి పాట పాడితే.. కళ్యాణ్ కీస్ అనే అతను మ్యూజిక్ కంపోజ్ చేశాడు. రాము రాథోడ్, లిఖిత అనే అమ్మాయి ఈ పాటకు డ్యాన్స్ కూడా చేశారు. ఎక్కడా తగ్గకుండా ఒక సినిమా పాటలా కలర్‌ఫుల్‌గా ఉంటుంది పాట.. అంతే కాకుండా రాము "ఓ పిలగా వెంకటేశు.. "సొమ్మసిల్లి పోతున్నవే ఓ పిల్ల రాములమ్మ.. అనే పాటలు కూడా రాశాడు.

## డ్యాన్స్, ప్రజెంటేషన్ అదుర్స్

ఇక.. తనకి అలవాటైన భాష, యాసలో పాటలు, పదాలను రాస్తూ, ధ్యాన్స్ మాస్టర్, మ్యూజిక్ డైరెక్టర్ కంపోజ్ చేసిన సంగీతం, ధ్యాన్స్ రెండిటికీ తన వాయిస్, స్టెప్స్ మ్యాచ్ చేస్తూ చాలా బాగా ప్రెజెంట్ చేస్తున్నాడు. ఈ పాటల్లో అమ్మాయిలు కూడా బాగా డ్యాన్స్ చేశారు. యూట్యూబ్‌లో లక్షలాది మంది చూసిన ఈ వీడియో హల్ చల్ అవుతోంది. అంతేకా కుండా రాముకు వీడియోలు చేయడంలో చాలా ఇంట్రెస్ట్ ఉందేమో.. మనసు పెట్టి చేసేస్తున్నాడు అనిపించేలా ఉంటున్నాయి.

**రానూ.. బొంబయికి రానూ.. చాలా బాగుంది..
మీరూ ఈ వీడియో చూసి ఎంజాయ్ చేయండి**



# కిస్.. కిస్.. కిస్ కిసిక్కు!

## ముద్దుకి, గ్లామర్ షోకి రెడీ అంటున్న రీతు వర్మ

చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన రీతు వర్మ ఇప్పుడు హీరోయిన్‌గా మారి సినిమాలు చేస్తోంది. తెలుగు, తమిళంలోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను ఆకట్టుకుంటుంది. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది. తర్వాత సినిమాల్లోకి అడుగుపెట్టింది. ఎన్టీఆర్ హీరోగా శీనువైట్ల దర్శకత్వంలో వచ్చిన బాద్‌షా సినిమాలో హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది. నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లోనూ ఆకట్టుకుంది. 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని, శ్రీవిష్ణు స్వాగ్ సినిమాలు చేసింది. రీసెంట్ గా సందీప్ కిషన్ హీరోగా నటించిన మజాకా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

### అన్నింటికీ రెడీగా ఉన్నా..

ఇక ఈ అమ్మడు కెరీర్ బిగినింగ్ లో పద్ధతిగా కనిపించింది. కానీ ఇప్పుడు గేరుమార్చి గ్లామర్ డోస్ పెంచేస్తుంది. ఈ మధ్య రీతు వర్మ గ్లామరస్ ఫొటోలు సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతున్నాయి. తాజాగా రీతు వర్మ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది అన్న ప్రశ్నకు.. "నాకు ఫైటింగ్‌లతో ఉండే మంచి యాక్షన్ పాత్ర చెయ్యాలని ఉంది. అలాగే పూర్తి స్థాయి పీరియడ్ పాత్ర చేయాలనుంది అంటూ చెప్పుకొచ్చింది. అలాగే నేను ముద్దు సీన్లు చెయ్యను అనేది ఓరూమర్. కథలో డిమాండ్ ఉండి, కథకు తగ్గట్లుగా అయితే చేస్తాను. గ్లామర్ షోకి కానీ, ముద్దు సీన్లకు వ్యతిరేకం కాదు. బహుశా నేను అలాంటివి చేయను అనుకొని దర్శకులు నాకు ఛాన్స్ లు ఇవ్వడం లేదేమో.. కథలో అవసరం అనుకుంటే చేస్తాను అని చెప్పుకొచ్చింది రీతు వర్మ.





# 70 ఏండ్ల వయస్సులో మళ్లీ పెళ్లి!

## నాలుగో వివాహం చేసుకున్న కబీర్ బేడి

- 29 ఏళ్ల వయస్సున్న అమ్మాయిని పెళ్లాడిన నటుడు
- బాలీవుడ్ టు టాలీవుడ్ దాకా ఇదే చర్చ

ప్రస్తుతం బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్, గౌరీ స్ప్రాట్ ల డేటింగ్ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా వీరిద్దరి ఏజ్ గ్యాప్ గురించి నెట్టింట తీవ్రమైన చర్చ నడుస్తోంది. అయితే ఇది జరుగుతుండగానే బాలీవుడ్ కు చెందిన ఓ స్టార్ నటుడు 70 ఏళ్ల వయసులో నాలుగో వివాహం చేసుకున్నాడు. అది కూడా తన కూతురి వయసున్న 29 ఏళ్ల నటితో. ఆయన మరెవరో కాదు నటుడు కబీర్ బేడి. హిందీతో పాటు పలు తెలుగు సినిమాల్లోనూ నటించాడీ లెజెండరీ యాక్టర్. సమంత శాకుంతలం, బాలకృష్ణ పైసా వసూల్, గౌతమీ పుత్ర శాతకర్ణి తదితర తెలుగు సినిమాలతో తెలుగు ఆడియన్స్ ను పలకరించాడు సీనియర్ యాక్టర్. సినిమాల సంగతి పక్కన పెడితే ఈ నటుడి వ్యక్తిగత జీవితం ఎప్పుడూ హాట్ టాపిక్కే.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com